నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


ఆదివారం 8, అక్టోబర్ 2023 16 పేజీలు


## అమావాస్య వెళ్లాకే అభ్యర్థుల

# ఖరారు



- కసరత్తు పూర్తి...ప్రకటనే తరువాయి
- ఆశావాహుల్లో ఉత్కంఠత
- కాంగ్రెస్ బస్సు యాత్రకు కార్యాచరణ
- ఎంపిగా పోటీ చేస్తానంటున్న జానా



ప్రభాతవార్త సూర్యాపేట

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నోటిఫికేషన్ మూడు నాలుగు రోజుల్లో ప్రకటిస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. అన్ని రాజకీయ పక్షాల నాయకులు మరింత అలర్ట్ అవుతున్నారు. అధికార పార్టీ అభ్యర్థులు మాత్రం ఉరుకులుపరుగులు పెడుతున్నారు. ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల కార్యక్రమంలో బిజీబిజీగా తిరుగుతున్నారు. సమయం మీరితే అభివృద్ధి పనులు ప్రారంభించలేమంటూ హడావుడి చేస్తున్నారు. ఏ క్షణాన నోటిఫికేషన్ వచ్చినా ఎన్నికలకు సిద్ధమంటూ ప్రచార హోరు పెంచారు. టికెట్ల కోసం దరఖాస్తులు చేసుకున్న కాంగ్రెస్ ఆశావాహుల్లో తీవ్ర టెన్షన్ నెలకొంది. అభ్యర్థుల ఖరారులో జాప్యం చేస్తుండడంతో వారికి ఏమి పాలుపోవడం లేదు. వివరాలు 2 పేజీలో...


## శానంపూడికి దళిత బంధు సెగ

- కాన్వాయ్‌ను అడ్డుకున్న మహిళలు
- మద్దతు పలికిన ప్రతిపక్షాలు
- అడ్డు తొలగించిన పోలీసులు



2లో...

# తుంగతుర్తి పీఠం దక్కేదెవరికో?



- కాంగ్రెస్ కా, బిఆర్ఎస్ కా? ప్రజా తీర్పు ఎటువైపు
- కాంగ్రెస్ అద్దంకి టికెట్ ఇస్తే కిషోర్ గెలుపు ఖాయమైనట్లే
- కిషోర్‌కి తలనొప్పిగా మారిన దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలు
- గతంలో కిషోర్ అనుచరులు చేసిన దాడులతో నియోజకవర్గంలో మాల మాదిగల మధ్య విబేధాలు
- కాంగ్రెస్ అభ్యర్థి మారితే కిషోర్‌కి ఎదురీత తప్పదు అంటున్న విశ్లేషకులు
- బిఎస్పీ, బిజెపి పార్టీల నాయకత్వ లోపంతో ప్రభావం చూపలేకపోతున్నాయి

2 లో..

నాగారం,ప్రభాతవార్త : తుంగతుర్తి నియోజకవర్గ పీఠం ఎవరికి దక్కుతుందని మండల మేధావి వర్గం అనుమానం వ్యక్తం చేస్తుంది. అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకా లేక అధికారం కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ పార్టీకా అని నియోజకవర్గ రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో బిజెపి, బిఎస్పీ పార్టీల ప్రభావం అంతగా ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. ద్విముఖ పోటీలో ప్రజా తీర్పు ఎటువైపు ఉంటుందో వేచి చూడాల్సిందేనని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మళ్లీ అద్దంకి దయాకర్‌కు టికెట్ కేటాయిస్తే కిషోర్ ముచ్చటగా మూడోసారి గెలవడం ఖాయమని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు


## ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ రాజ్ ఏఈ



ఆలేరు, ప్రభాతవార్త: ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో సీసీ రోడ్డు కాంట్రాక్టర్ ఐల శ్రీశైలం నుండి రూ. 80,000 లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అదికారులు, శారాజీపేట గ్రామంలో 16 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌ను 5 శాతం కింద లంచం డిమాండ్ చేసి గత రెండు నెలలుగా ఎంబి రికార్డు చేయకుండా తిప్పుతుండగా విసుగు చెందిన కాంట్రాక్టర్ ఈ నెల 5వ తేదీన ఏసీబీ అదికారులకు పిర్యాదు చేశారని చెప్పారు. 2లో...

- రోజు రోజుకూ పెరిగిపోతున్న వైరల్ ఫీవర్స్
- ప్రభుత్వ ఆసుపత్రిలో బారులు తీరుతున్న ఔట్‌పేషెంట్స్
- బెడ్స్ ఖాళీలేక ఇబ్బందులు పడుతున్న రోగులు

# ఫీవర్స్ ఫీయర్



రామన్నపేట, ప్రభాతవార్త : రోజు రోజుకూ పెరిగిపోతున్న వైరల్ ఫీవర్ రోగులతో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఔట్‌పేషెంట్ వార్డు కిటకిటలాడుతుంది. ప్రతీ రోజూ 350 నుండి 400 మంది వరకు పలు ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రికి వస్తుండటం పరిపాటిగా మారింది. కాగా 22మంది వైద్యులతో సేవలందించాల్సి ఉన్న ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో కేవలం నలుగురు వైద్యులు మాత్రమే ఉండటంతో వారి ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి.

2లో...

# బెల్ట్ తీసేది ఎప్పుడో..?

- మాముళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు
- మద్యం ప్రియుల జేబులకు చిల్లు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాలు



కోదాడ ఎక్సైజ్ కార్యాలయం

2లో...

# అమావాస్య వెళ్లాకే అభ్యర్థుల ఖరారు

మొదటి పేజీ తరువాయి

అమావాస్య వెళ్లిన తరువాతే అభ్యర్థుల పేర్లు ప్రకటించేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకుంటుంది. ఈ నెల 14 తరువాతే ఖరారు చేసేందుకు నిర్ణయించినట్లు సమాచారం. నోటిఫికేషన్ రాకముందే అభ్యర్థుల పేర్లు ప్రకటిస్తే ప్రచారంలో దూసుకుపోవచ్చని ఆశిస్తున్న వారికి రోజోరోజుకు నిరాశే ఎదురవుతుంది. టికెట్ల కేటాయింపు కసరత్తు పూర్తి గావించారు. ఇక ప్రకటించడమే తరువాయి. అమావాస్య ముందు ప్రకటించవద్దనే సెంటిమెంట్ పార్టీ నాయకులకు వెంటాడుతోంది. ఈ నేపథ్యంలో అమావాస్య వెళ్లిన తరువాతే ప్రకటించేందుకు సమాయత్తమవుతున్నారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. రెండుమూడు రోజుల్లో పిసిసి రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశమై మరోసారి చర్చించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తుంది. ఆలస్యం అమృతం విషం అన్నట్లు ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ అభ్యర్థుల ప్రకటనలో జాప్యం చేయడం పట్ల ఆశావాహులు కొంత అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారి జాబితాను ప్రకటించిన తరువాత తిరిగి మార్పులు చేర్పులు లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ప్రకటనలో ఆలస్యం అవుతుందని పలువురు పార్టీ నాయకులు అంటున్నారు. పరిస్థితులను చూస్తుంటే ఈసారి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల ఖరారులో ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తుందనేది అర్థమవుతుంది. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో బస్సు యాత్ర చేపట్టేందుకు సమాయత్తమవుతుంది. ఈ యాత్రను ఎఐసిసి ప్రధానకార్యదర్శి ప్రియాంకగాంధీ పార్లమెంట్ సభ్యుడు రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే యాత్రకు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. రెండుమూడు రోజుల్లో షెడ్యూల్ ప్రకటించనున్నట్లు పార్టీ వర్గాల బోగట్టా. ఇప్పటికే గ్యారంటీ కార్డులతో గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు దగ్గరవుతున్నారు. బస్సు యాత్రను చేపట్టి ప్రజలను మరింత చైతన్యపర్చనున్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించనున్నారు. బస్సు యాత్ర ఎన్నికల వేళ పార్టీకి ప్రయోజనాన్ని కల్గించనున్నట్లు పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. కాగా బిఆర్ఎస్, బిజెపి తదితర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి వలసలు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే పలు చోట్ల ప్రధాన నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. బస్సు యాత్ర సందర్భంగా పలుపార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్‌లోకి చేరేందుకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే సమయం దగ్గర పడుతున్న కొద్ది రాజకీయ సమీకరణలు మారుతున్నాయి. అభ్యర్థులు ప్రకటించగానే సమీకరణలో మరింత మారే అవకాశం లేకపోలేదు. అయితే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాజకీయ ఉద్దండుడు మాజీ మంత్రి కుందూరుజానారెడ్డి శాసనసభ ఎన్నికల బరి నుంచి నిష్క్రమించి ఎంపిగా పోటీ చేస్తానని ప్రకటించడంతో పార్టీలో చర్చనీయాంశమైంది. పలు పర్యాయాలు ఎమ్మెల్యేగా మంత్రిగా పనిచేసిన అపారమైన అనుభవం కలిగిన జానారెడ్డి ఎంపిగా పోటీ చేయాలనుకోవడం సరైన నిర్ణయమని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నారు. నల్లగొండ ఎంపిగా ఉన్న నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ నుంచి ఎమ్మెల్యేగా భువనగిరి ఎంపిగా ఉన్న కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నల్లగొండ ఎమ్మెల్యేగా పోటీ చేయనున్న నేపథ్యంలో జానారెడ్డి నల్లగొండ నుంచి ఎంపిగా పోటీ చేస్తారని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. అన్ని పార్టీల నాయకులతో జానారెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీ హయాంలో హోంశాఖ పంచాయతీరాజ్, వ్యవసాయశాఖల మంత్రిగా ఆయన పనిచేశారు. అనుభవం కలిగిన జానారెడ్డి ఎంపిగా పోటీ చేస్తే పరిస్థితులు అనుకూలించవచ్చంటున్నారు. ఇదిలా ఉండగా భారతీయ జనతాపార్టీ కూడా వరుస సమావేశాలు, సభలపై దృష్టి సారించింది. రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తుంది. అభ్యర్థులను ఖరారు చేయడంలో మాత్రం జాప్యం చేస్తున్నారని బిజెపి ఆశావాహులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడేనాటికి మరిన్ని సభలు నిర్వహించే పనిలో బిజెపి రాష్ట్ర నాయకత్వం నిమగ్నమైంది. దీంతో అభ్యర్థుల ఖరారు మరింత ఆలస్యం కావచ్చంటున్నారు. ఏది ఏమైనప్పటికీ కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల ఖరారు అమావాస్యవెళ్లిన తరువాతే ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీ రాజ్ ఏఈ

మొదటి పేజీ తరువాయి



ఫిర్యాదును అందుకున్న ఏసీబీ అధికారులు ఐదో తేదీ నుండి కాంట్రాక్టర్ రమేష్‌పై నిఘా పెట్టి శనివారం కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని ఏసీబీ డీఎస్పీ ఎంవీ శ్రీనివాస్ తెలిపారు. ఆఫీస్‌తో పాటుగా తన నివాసం తార్నాకలో కూడా ఏక కాలంలో సోదాలు నిర్వహించమన్నారు. ప్రస్తుతం ఏసీబీ కస్టడీ లోనే ఏఈ సురేష్ ఉన్నాడని చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఐ వెంకట్‌రావు, రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

# బెల్ట్ తీసేది ఎప్పుడూ..?

మొదటి పేజీ తరువాయి

కోదాడ టౌన్, ప్రభాతవార్త: కోదాడ మున్సిపాలిటీ పరిధిలో పెద్ద సంఖ్యలో కొనసాగింపబడుతున్న అనధికారిక మద్యం విక్రయ దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. కోదాడలో అనుమతి పొందిన 12 వైన్స్‌లు ఉండగా పెద్ద సంఖ్యలో అనధికారిక మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో మారుమూల ప్రాంతంలో రహస్యంగా నిర్వహించబడిన బెల్ట్ షాపులు నేడు పట్టణ ప్రధాన రహదారితో పాటు గృహ నివాసాల మధ్య సైతం బాహాటంగా మద్యం విక్రయాలు చేపట్టడంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంలో వైన్స్‌ల వద్ద కోదాడ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడంతో పట్టణ శివారు ప్రాంతాల్లోని బెల్ట్ షాపులను ఆశ్రయిస్తున్నారు. పట్టణంలో నెలకొన్న వైన్ దుకాణాల దారులు ఆయా ప్రాంతాలలోని బెల్ట్ షాపులకు మద్యం స్వయంగా వారే అందించడంతో దుకాణాదారులపై చర్యలు తీసుకునేందుకు అధికారులు వెనకడుగు వేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో నిర్వహించబడుతున్న అనధికారిక మద్యం విక్రయకేంద్రాల నుండి ఎక్సైజ్ అధికారులకు ముడుపులు నెలవారీగా ఉండటంతో ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్సైజ్ కార్యాలయానికి సమీపంలోని పట్టణ ప్రధాన రహదారి వెంట నెలకొన్న దుకాణాల వద్ద పెద్ద సంఖ్యలో ద్విచక్ర వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తున్నా ఎక్సైజ్ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఉద్దేశం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు కోదాడ పట్టణంలోని అనుమతి పొందిన వైన్స్ దుకాణాలలో నిబంధనకు విరుద్ధంగా పరిమితికి మించి పర్మిట్ రూంలో నిర్వహిస్తున్న వాటర్ బాటిళ్ల గ్లాసులు కూల్డ్రింకులు విక్రయించరాదన్న నిబంధనను ఉల్లఘిస్తున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు బెల్టషాప్‌లో కారణంగా పట్టణ శివారులో పలు వివాదాలు చోటు చేసుకున్న సంఘటన కూడా నెలకొన్నాయి. దీంతోపాటు పట్టణ పరిధిలోని అశోక్‌నగర్, బాలాజీ నగర్, అనంతగిరి రోడ్, గాంధీ నగర్, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద ఏర్పడిన మద్యం దుకాణాల కారణంగా ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ప్రభుత్వ ఆక్రమిత స్థలంలో బెల్టషాపు నిర్వహిస్తూ ప్రజలు అసౌకర్యానికి గురి చేసినప్పటికీ అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలువురు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ అధికారులు ఉమ్మడి జిల్లాలో బెల్ట్ షాపులపై జరుగుతున్న దాడులను పరిగణనలోకి తీసుకుని కోదాడ పట్టణంలో ప్రజలకు ఇబ్బందికరంగా మారిన అక్రమ మద్య విక్రయ కేంద్రాలను తొలగించాలని పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

# తుంగతుర్తి పీఠం దక్కేదెవరికో?

మొదటి పేజీ తరువాయి

నియోజకవర్గ పరిధిలో కొన్ని ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన సర్వేలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లభించినప్పటికి గత ఎన్నికల్లో ఓడినప్పటి నుండి అద్దంకి దయాకర్ ఈ ప్రాంతానికి మళ్లీ రాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమస్యలను పట్టించుకోకుండా హైదరాబాదులోనే ఉండడంతో సొంత పార్టీలోనే ఆయనకు వ్యతిరేకత ఏర్పడింది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఆలోచించి మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయిస్తే తుంగతుర్తి పీఠం కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గతంలో నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే గాదరి కిషోర్ అనుచరులు నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో తుంగతుర్తికి చెందిన పాల్వాయి నగేష్ అనే వ్యక్తిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అదేవిధంగా తుంగతుర్తికి చెందిన మరో నాయకుడు పాల్వాయి సాయిబాబాపై తిరుమలగిరిలో దాడికి దిగారు. దీంతో ఆగకుండా మరోమారు అడ్వకేట్ యుగందర్‌పై దాడికి దిగి ప్రజల దృష్టిలో రౌడీ రాజకీయాలకు తెరలేపిన వారయ్యారు. ఈ దాడుల వలన తుంగతుర్తి నియోజకవర్గంలో మాల మాదిగ సామాజిక వర్గాల మధ్య వర్గ విభేధాలు భగ్గుమన్నాయి. దాడి ఘటనలతో భయభ్రాంతులకు గురైన ప్రజలు తుంగతుర్తి నియోజకవర్గంలో మార్పును గట్టిగా కోరుకుంటున్నారు. మరోమారు కిషోర్‌కుమార్‌ని గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గంలో స్వేచ్ఛగా జీవించలేమని గుసగుసలాడుకుంటున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ప్రధాన పార్టీలలో నియోజకవర్గంలో బిజెపి, బిఎస్పీ అంతగా ప్రభావం చూపలేకపోవడంతో ప్రజల చూపు కాంగ్రెస్ పార్టీపై పడిందని అంటున్నారు. రానున్న ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకొని ఓటు వేస్తారని అంటున్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దళిత బంధు, బిసి బంధు, గృహలక్ష్మి పథకాలలో లబ్దిదారులుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమకు అనుకూలమైన వారిని ఎంపిక చేయడం వలన గ్రామాలలో తీవ్రస్థాయిలో బిఆర్ఎస్ పార్టీపై వ్యతిరేకత ఏర్పడింది. దళిత బంధు విషయంలో ఎమ్మెల్యే తన పార్టీ నాయకులకు ఇవ్వాలని బాహాటంగానే చెప్పుకుంటున్నాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎన్నికల ముందు ప్రజల్లో వ్యతిరేకత రావడం వలన ఎన్నికలు కిషోర్‌కి తలనొప్పిగా మారనున్నాయి. బిఎస్పీకి సరైన నాయకత్వం లేకపోవడంతో మేధావి వర్గం ఆందోళన చెందుతుంది.

# ఫీవర్స్ ఫీయర్

మొదటి పేజీ తరువాయి



ప్రస్తుతం సీజనల్ వ్యాధుల బారిన పడిన రోగులే కాకుండా, ఇతర కారణాలతో ఇబ్బందులెదుర్కొంటున్న రోగులు వందల సంఖ్యలో వస్తుండటంతో వారికి వైద్యసేవలు అందించడంలో చాలా భారంగా ఉంటూ మానసిక ఒత్తిడికి లోనవుతున్నట్లు పలువురు వైద్యులు అంటున్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి సుమారు 53 సంవత్సరాల కాలం నాటి భవనంలోనే ఇప్పటికీ అందులోనే కొనసాగుతుంది. ఈ భవనంలోని కొన్ని వార్డుల్లోని పైకప్పు పెచ్చులూడి పడిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఆసుపత్రి భవనానికి పలుమార్లు మరమ్మత్తులు చేపట్టి వైద్యసేవలు అందిస్తూ వస్తున్నారు. 50 పడకల ఆసుపత్రిగా ఉన్న ఇక్కడికి ఇన్‌పేషెంట్ల తాకిడి విపరీతంగా పెరిగిపోతుండటంతో ఒకే బెడ్‌పై ముగురు, నలుగురు పేషెంట్లను పెట్టి వైద్యులు వారికి సేవలందించాల్సిన పరిస్తితి ఏర్పడింది. ఇటీవల స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చొరవతో రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు 17.5 కోట్ల రూపాయలను మంజూరు చేయగా ఇటీవల 5.75 కోట్లను విడుదల చేసారు. గత 53 సంవత్సరాల నాటి పురాతన భవనం నుండి ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలకు మోక్షం లభించినట్లైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే అవసరమైన వైద్యులను నియమించి రోగులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



**ఆసుపత్రి సూపరిండెంట్ బి.వీరన్న వివరణ :** ప్రస్తుతం సీజనల్ వ్యాధులతో బాధపడుతూ ఆసుప త్రికి రోగుల తాకిడి పెరిగిపోతుండంటంతో కాస్తా ఇబ్బందైనా దాదాపు అందరికీ సేలందిస్తూ రోగులకు అందుబాటులో వైద్యులు ఉండేలా చూస్తున్నామని, ప్రభుత్వం నూతన భవనానికి నిధులు మంజూరుచేయడం మంచి పరిణామమని తెలిపారు. అవసరమైన వైద్యులను నియమించాలని ఉన్నతాధి కారులకు నివేదించినట్లు త్వరలో ఆ ఏర్పాటు కూడా పూర్తవుతుందని రోగులకు మెరుగైన వైద్యం అందించేలా కృషి చేస్తామని వివరించారు.

# శానంపూడికి దళిత బంధు సెగ

పాలకీడు అక్టోబర్ 7 ప్రభాతవార్త

దళిత బంధు సెగ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి తగిలింది. శనివారం జాన్ పహాడ్ దర్గా వద్ద రూ.50లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు వెళుతున్నాడన్న విషయం తెలుసుకున్న బొత్తలపాలెం గ్రామానికి చెందిన దళితులు భారీగా చేరుకొని కాన్వాయ్‌ను అడ్డుకునేందుకు విశ్వ ప్రయత్నం చేశారు. పోలీసులు, అధికార పార్టీ నాయకులు దళితులను అడ్డు తొలగించేందుకు కొద్దిసేపు కష్ట పడాల్సి వచ్చింది. ఎంపిపి భూక్య గోపాల్, సిపిఎం నాయకుల ఆధ్వర్యంలో దళిత మహిళలు ఒక్కసారిగా రోడ్డుమీద గందరగోళం సృష్టించారు. పోలీసులు వారిని అడ్డు తొలగించేందుకు నానా యాతలు పడ్డా రు. సిఎం డౌన్ డౌన్ అక్రమార్కులకు దళిత బంధు ఇచ్చారంటూ నినాదాలు చేశారు. ఎస్ఐ లింగయ్య ఆధ్వర్యంలో పోలీసులు వలయంగా ఏర్పడి మహిళలను నెట్టివేసి కాన్వాయ్‌ను పంపించారు. ఈ కార్యక్రమంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు, మహిళలు, దళితులు ఉన్నారు.

# పోరాట యోధులు చరిత్రలో నిలిచిపోతారు

– ఘనంగా మెదరమెట్ల సీతారామయ్య 26వ వర్ధంతి

*గరిడేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త*

కమ్యునిస్టు ఉద్యమంలో పోరాట యోధులు చరిత్రలో నిలిచిపోతారని, అలుపెరగని పోరాటం చేసి ప్రజల గుండెల్లో చిరస్మరణీయునిగా నిలిచిన ఈప్రాంత కమ్యునిస్టు ఉద్యమకారులు స్వర్గీయ మెదరమెట్ల సీతారామయ్య అందరికి ఆదర్శ ప్రాయుడని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మెదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో సీతారామయ్య 26వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లా డుతు 1924లో సాధారణ రైతు కుటుంబంలో పుట్టిన సీతారామయ్య బాల్యం నుంచే పోరాట మార్గాన్ని ఎంచుకున్నారని తెలిపారు. ఆయన జీవితం విప్లవ రాజ కీయాలతో పెనవేసుకుందన్నారు. 15ఏండ్ల వయస్సు నుంచే పాటలు పాడడం, నాటకాలు వేయడం, రామ యణం, భాగవతం చదవటంలాంటివి నిత్య



కృత్యంగా ఉండేవన్నారు. విప్లవాలకు ఉద్య మాలకు పురటిగడ్డలాంటి వెలిదండ గ్రామం నేటికి వామపక్ష ఉద్యమాల దండలో దారంలాగా నిలిచి వుంటుందన్నారు. అలాంటి గడ్డపై సీతారామయ్య ప్రజాపోరాటాలు నిర్వహించి నిరంతరం ప్రజా సమస్యలపై ప్రజల భాగస్వామ్యంతో ఉద్యమాలు నిర్వహించేవారని తెలిపారు. కమ్యునిస్టు ఉద్యమంలో ఎన్ని కష్టాలు, నష్టాలు వచ్చినా ప్రజలతో మమేకమవుతు తెలంగాణ సాయుధ పోరాట యోధునిగా, సిపిఎం హుజుర్‌నగర్, కోదాడు ఉమ్మడి తాలూక కార్యదర్శిగా, రాష్ట్ర కమిటి సభ్యులుగా ఉద్యమానికి చుక్కానిలాగా నిలిచారన్నారు. గ్రామ సర్పంచుగా, సింగిల్‌విండో ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శాసనసభ్యునిగా ఒకసారి ఎన్నికల బరిలో నిలిచి ఈప్రాంత కమ్యునిస్టు ఉద్యమంలో తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించారని తెలిపారు. సీతారామయ్య స్థూపం వద్ద ఆయన సతీమణి అనసూయమ్మ జెండా ఆవిష్కరించగా, మండల పార్టీ కార్యదర్శి షేక్ యాకూబ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు అనంతు ప్రకాశ్, పల్లె వెంకటరెడ్డి, వట్టెపు సైదులు, ముత్యాలు, దుగ్గి బ్రహ్మం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మొలక లపల్లి రాములు, యుటిఎఫ్ నాయకులు బంగారయ్య, మండల కమిటి సభ్యులు యానాల సోమయ్య, సుశీల, బిక్షమయ్య, మట్టయ్య, అర్జున్, నందిగామ సైదులు, బ్రహ్మం, వెంకన్న, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 9వ తేదీన అనుముల మండల సర్వసభ్య సమావేశం

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 7:*

అనుముల మండల సర్వసభ్య సమావేశం ఈనెల 9వ తేదీన అనుముల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో గోళ్ల లక్ష్మి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల సర్వ సభ్య సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచ్‌లు, అధికారులు తప్పకుండా హాజరుకావాలని, మండల స్థాయి అధికారులు వారి వారి అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి నివేదికలను తీసుకొని సకాలంలో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 7:*



హాలియా మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి సీడీఎఫ్ నిధుల నుంచి మంజూరైన పది లక్షల రూపాయల వ్యయంతో మున్సి పాలిటీలోని 11వ వార్డు జనారెడ్డి నగర్‌లో డ్రైనేజీ నిర్మాణ పనులను హాలియా మున్సిపాలిటీ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ జిల్లా ఫోరం అధ్యక్షులు వర్రె వెంకట్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.

## చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు - నారం ప్రిన్స్‌పల్ సైంటిస్టు బాలకృష్ణన్

*గరిడేపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త*

చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని అటువంటి చిరుధాన్యాల విలువ ఆధారిత ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నారం ప్రిన్సిపల్ సైంటిస్టు షెడ్యూల్డ్ కులాల ఉప ప్రణాళిక ఛైర్మన్ డాక్టర్ ఎమ్ బాలకృష్ణన్ అన్నారు. మండలంలోని గడ్డిపల్లిలో ఉన్న కెవికెలో నేషనల్ అకాడమీ ఆరఫ్ అగ్రికల్చర్ రీసర్చ్ మేనేజ్‌మెంట్ (నారం) హైదరాబాద్ వారి ఆర్థికసహాయంతో నిర్వహిస్తున్న చిరుధాన్యాలు వాటి విలువ ఆధారిత ఉత్పత్తులపై 6 రోజుల శిక్షణా క్యాక్రమాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు చిరుధాన్యాలు వాటి ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే లాభాలను ఆయన వివరించారు. చిరుధాన్యాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు తయారుచేసుకుని మార్కెటింగ్ చేపట్టడం ద్వారా యువతులు స్వయం ఉపాధి అవ కాశాలు పొందవచ్చని తెలిపారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త అండ్ హెడ్ బి.లవకుమార్ మాట్లాడుతు కెవికెలో షెడ్యూల్ కులాల



వారి అభివృద్ధికోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. గృహ విజ్ఞాన శా స్త్రవేత్త ఎన్.సుగంధి మాట్లాడుతు చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలు,కొర్రలు మొదలైన వాటితో బిస్కెట్స్, కేక్, దిల్‌పసందు, రాగిలడ్డు, మురుకులు లాంటివి తయారుచేసే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో శా స్త్రవేత్త కిరణ్, 25మంది యువతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి; సర్పంచి ఉప్పు ప్రకాష్

*రామన్నపేట, అక్టోబరు7 ప్రభాతవార్త*



విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని సర్పంచి ఉప్పు ప్రకాష్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్పోర్ట్స్ మెటీరియల్‌ను శనివారం మండలంలోని లక్ష్మాపురంలో విద్యార్థులకు, యువక్రీడాకారులకు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ టీఆరెస్ ప్రభుత్వం ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడంతో పాటుగా క్రీడాకారులకు స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేయడం సంతోషకరమైన విషయమన్నారు. యువత ఈ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకుని క్రీడల్లో నైపుణ్యం సాదించడమే కాకుండా మానసికంగా, శారీరకంగా ధృడంగా తయారు కావాలని తెలపారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచి బత్తుల శంకరయ్య, కార్యదర్శి కాలెబోయిన రమేష్, సింగిల్‌విండో డైరెక్టర్ మంగళంపల్లి కొండల్‌రెడ్డి, వార్డుసభ్యులు చిత్రకంటి స్వామి పాల్గొన్నారు.

## నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే భగత్

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 7:*

హాలియా మున్సిపాలిటీలో 13.5 కోట్లతో నూతనంగా నిర్మించబోతున్న మినీ ట్యాంక్ బండ్, చిల్డ్రన్స్ పార్క్, అప్రోజ్ రోడ్ పనులను సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా అక్కడ జరుగుతున్న పనుల వివరాలను అడిగి తెలుసుకున్నరు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి అయ్యేవిధంగా చూడాలని అధికారులను అదేశించి, పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో ఎడమ కాల్వ మాజీ ఛైర్మన్ మలిగిరెడ్డి లింగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, ఎగ్జిక్యూటీవ్



ఇంజనీర్ సత్యనారాయణ, ఏఈ వెన్నెల్, ప్రసాద్, సురభి రాంబాబు, వెంకట్‌రెడ్డి, సైదాచారి, రావుల లింగయ్య, అన్వరుద్దీన్, మాతంగి కాశయ్య, బందిలి సైదులు, దుర్గారావు, రావులపాటి ఎల్లయ్య, షకీల్, సైదులు, రెడ్డిపల్లి జానకిరాములు, హుస్సేన్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## సాగర్ల సత్తయ్యకు డాక్టరేట్ ప్రధానం

*చిట్యాల రూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త*




చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు, రచయిత సాగర్ల సత్తయ్యకు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రక టించింది. ప్రొఫెసర్ వేలూరి శ్రీదేవి మార్గదర్శకత్వంలో 'దోరవేటి సమగ్ర సాహిత్యం – ఒక అధ్యయనం' అనే అంశంపై పరిశోధన చేసి సిద్ధాంత వ్యాసంను సమర్పించినందుకు సత్తయ్య కు విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించినట్లు ఆయన తెలిపారు. కథ నవల పద్యం నాటకం గేయం ఇత్యాది అనేక ప్రక్రియల్లో 40కి పైగా గ్రంథాలు రాసిన దోరవేటి సాహిత్యంలోని మానవీయ విలువలను సాంస్కృతిక విలువలను దేశభక్తిని సామాజిక స్పృహను సత్తయ్య తన పరిశోధన ద్వారా సిద్ధాంత వ్యాసంలో ప్రతిపాదించారు. డాక్టరేట్ సాధించిన సత్తయ్యను చిట్యాల ప్రాంతానికి చెందిన సాహితీవేత్తలు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఎల్లోజు బ్రహ్మచారి, పెరుమాళ్ళ ఆనంద్, డాక్టర్ మండల స్వామి, కుకుడాల గోవర్ధన్, పగిడిపాటి నరసింహ తదితరులు అభినందించారు.

# నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలి

**....అఖిలపక్ష నాయకులు డిమాండ్**

*నాంపల్లి,7అక్టోబర్,ప్రభాతవార్త:*

నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని అఖిలపక్ష నాయకులు డిమాండ్ చేశారు. గత 24రోజులుగా నాంపల్లి మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని అఖిలపక్షాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు.శనివారం దీక్ష కార్యక్రమాన్ని కొనసాగించి వారు మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. నాంపల్లిని చండూరులో కలపవద్దని, దేవరకొండ డివిజనలోనే కొనసాగించాలని , ఈ ప్రాంత 20తండాల గిరిజనుల మనోభావాలు దెబ్బతినేవిదంగా నిర్ణయాలు తీసుకుంటే గుణపాఠం చెబుతారన్ని ఈసందర్భంగా వారు హెచ్చరించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసేవరకు పోరాటం ఆగేదిలేదన్నారు. అధికార ప్రజా ప్రతినిధులు, నాయకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అన్ని అవకాశాలు ఉన్న నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ము భిక్షం, మండల నాయకులు గాదపాక వేలాద్రి, బిజెవైఎం జిల్లా కోశాధికారి పానుగంటి మహేష్, దోలుదెబ్బ మండల కన్వీనర్ పొన్నాల మల్లయ్య, మాధవరెడ్డి, బిఎస్పీ మండల అధ్యక్షుడు పల్లె వినోద్, గాదపాక సైదులు, పల్లేటి మహేష్,సురేష్,వెంకన్న, యాదగిరి, జనసేన పార్టీమండల అధ్యక్షుడు కూర్పాటి శ్రీను, లాలు నాయక్, డిఎస్పీ మండల అధ్యక్షుడు ఇరిగి సుదాకర్ మహారాజ్,తదితరులు పాల్గొన్నారు.



# నివేదికలకే పరిమితమైన మండల పరిషత్ సర్వసభ్యసమావేశం

### అభివృద్ధి పనులను పూర్తి గావించాలి




*నడిగూడెం, అక్టోబర్ 7 (ప్రభాతవార్త)*

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివార జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నివేదికలకే పరిమితమైంది. ఒక్క సభ్యుడు కూడా సమస్యలను అడిగినా దాఖలాలు లేవు. వివిధ శాఖల అధికారులు నివేదికలు చదువుతుంటే విన్నారే తప్ప ఏ ఒక్క సమస్యను సభ దృష్టికి తీసుకురాలేదు. మండలంలో సమస్య లే లేవన్నట్లుగా సభ్యులు వ్యవహరించారు. సభకు అధ్యక్షత వహించిన ఎంపిపి యాతాకుల జ్యోతిమధుబాబు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులన్ని పూర్తి గావించాలన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం, సహకారంతో పని చేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడపాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేలా చూడాలన్నారు. గ్రామాల్లో బతుకమ్మ చీరలను పండుగ వాతా వరణంలో పంపిణీ చేయాలన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుం దన్నారు. వినూత్న పథకాలను ప్రవేశపెట్టి విద్యార్థుల సంక్షేమానికి పాటుపడుతుందన్నారు. ఎంపిఒ లింగారెడ్డి, వ్యవసాయఅధికారి రాజ గోపాల్‌రావు, ఎంఇఒ సలీంషరీఫ్, ట్రాన్స్‌కో ఎఈ సైదా, ఎన్ఎస్‌పి ఎఈ దుర్గయ్య, పశువైద్య అధికారి అఖిల, వైద్యాధి కారులు లక్ష్మీ ప్రసన్న, విద్యాసాగర్, ఎపిఎం రామలక్ష్మి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ముత్యాలరావు, ఎపిఒ నగేష్, తదితర అధికారులు నివేదికలు చదివి విని పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు బడేటి వెంకటేశ్వర్లు యాదవ్, ఎంపిడిఒ ఎర్రయ్య, సూపరింటెండెంట్ సయ్యద్ ఇమామ్, సర్పంచ్‌లు వెంకటనర్సయ్య, వెంకట్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, ఎంపిటిసిలు గుండు శ్రీనివాస్, గార్లపాటి మాలతి, గోలి సునిత, పశువైద్యాధికారి రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఆర్టీసి, ఫారెస్టు, ఎక్సైజ్ శాఖల అధికారులు సమావేశానికి హాజరుకాలేదు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే నా

*మునగాల, అక్టోబర్ 7, (ప్రభాతవార్త):*

సంక్షేమ పథకాలన్నీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాకుండా గ్రామాల్లో గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలని, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పార్టీ నారాయణగూడెం గ్రామశాఖ సమావేశంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మీ దళిత బంధు బీసీలకు లక్ష రూపాయలు మైనార్టీలకు లక్షల రూపాయలు వచ్చే సంక్షేమ పథకాలు లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని, ఎమ్మెల్యే కార్యాలయంలో తమ ఇష్టానుసారంగా లబ్దిదారులను ఎంపిక చేయడం ఏంటని ప్రశ్నించారు. గ్రామాల్లో అనేకమంది నిరుపేదలు ఉన్నారని వారికి కాకుండా తమ పార్టీ కార్యకర్తలకు సంక్షేమ పథకాలు ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి లబ్దిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా చూడాలని కోరారు. లేని పక్షంలో సీపీఎం పార్టీ



ఆధ్వర్యంలో పేదలందరిని ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దేశీ రెడ్డి, స్టాలిన్ రెడ్డి, జ్యోతి, సర్పంచ్ వెంకట్‌రెడ్డి, శాఖ కార్యదర్శులు మల్లారెడ్డి, సురేస్, సీపీఎం పార్టీ గ్రామశాఖ సభ్యులు పాల్గొన్నారు.

# మండలంలో గడపగడపకు కాంగ్రెస్ ప్రచారం

*నడిగూడెం, అక్టోబర్ 7 (ప్రభాతవార్త)*

మండలంలోని చాకిరాల, శ్రీరంగాపురం, రత్నవరం, తెల్లబెల్లి, ఎక్లాస్‌ఖాన్‌పేట, రామాపురం, నడిగూడెం గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కార్డులను మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షురాలు నల్లమాద పద్మావతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామవీధుల్లో భారీ ర్యాలీలు చేపట్టారు. ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. పద్మావతిరెడ్డి మాట్లాడుతూ గ్యారంటీ కార్డుల పంపిణీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆశీర్వదించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎన్నో గ్రామాల్లో అర్హులకు



అందక నష్టపోయారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజల సంక్షేమానికి పాటుపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకురి వెంకట్‌రెడ్డి, ఎంపిటిసి గుండు శ్రీనివాస్, నాయకులు గుండు శ్రీనివాస్, ఏపూరి సుదీర్, పందిరి వెంకట్‌రెడ్డి,లక్ష్మినారాయణరెడ్డి, వంగవీటి రామారావు, నర్సి రెడ్డి, శ్రీకాంత్, నరేష్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

*నడిగూడెం, అక్టోబర్ 7 (ప్రభాతవార్త)*



మండలకేంద్రమైన నడిగూడెం 4,8వ వార్డుల్లో శనివారం సిసి రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ గడ్డం నాగలక్ష్మిమల్లేష్‌యాదవ్, ఎంపిటిసి గుండు శ్రీనివాస్ ప్రారంభించారు. నల్లగొండ ఎంపి నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రూ.4 లక్షల నిధులు మంజూరు చేయడంతో ఈ పనులు చేపట్టారు. గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేస్తామన్నారు. పార్టీలకతీతంగా గ్రామంలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు అన్ని వీధుల్లో సిసి రోడ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మేకల గంగరాజు, ఆస్మా నాగరాజు, నాయకులు అనంతుల మహేష్, గోపిచంద్, మహేంద్ర, మహేష్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మహిళల ఆశీర్వాదాలు ఉండాలి

*నడిగూడెం, అక్టోబర్ 7 (ప్రభాతవార్త)*

రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నందున ఆశీర్వాదించాలని ఎంపిపి యాతాకుల జ్యోతి మధు బాబు అన్నారు. శనివారం మండలంలోని తెల్లబెల్లి, రత్నవరం, చాకిరాల గ్రామాల్లో బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన అనంతరం ఆమె మాట్లాడారు. మహిళలు బతుకమ్మ పండుగను ఆనందోత్స వాలతో జరుపుకోవాలన్నారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తూ తెలంగాణ సాంప్రదాయాన్ని కొనసాగిస్తుందన్నారు. నడిగూడెంలో సర్పంచి గడ్డం నాగలక్ష్మిమల్లేష్‌యాదవ్ బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దేవబత్తిని వెంకటనర్సయ్య, పగడాల పద్మాప్రభాకర్‌రెడ్డి, వీరస్వామి, కార్యదర్శులు శ్రీనివాస్, విజయలక్ష్మి, నాయకులు నారాయణరావు, వెంకటేశ్వర్లు, బిక్షమల్లు, రామచంద్రయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.






# స్పోర్ట్స్ క్లబ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

*కోదాడ రూరల్ (ప్రభాతవార్త):*



పోలీస్ వ్యాయామ ఉపాధ్యాయ ఉద్యోగాల సాధనకు గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ అండగా ఉంటుందని స్పోర్ట్స్ క్లబ్ వ్యవస్థాపకులు నామ నరసింహారావు అన్నారు. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన కానిస్టేబుల్ ఉద్యోగాల ఫలితాల్లో గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శారీరకదారణ పరీక్షలకు శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గతంలో కోదాడ పోలీస్ ఉద్యోగాల సాధనకు శిక్షణ సౌకర్యం లేకపోవడంతో నగరాలకు వెళ్లి వేలకు వేలు ఫీజులు కట్టలేక నిరుద్యోగ యువత ఇబ్బంది పడే వారిని వారి సమస్యలను దృష్టిలో ఉంచుకొని కోదాడలోని గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలుగా ఉచితంగా శిక్షణ ఇస్తున్నామన్నారు. ప్రతి ఏడాది తమ వద్ద శిక్షణ పొందిన వారు ఎస్సైలుగా పోలీసులుగా వ్యాయామ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందారని చెప్పారు. కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎమ్.నాగు మాట్లాడుతూ..గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ ఉద్యోగాల సాధనకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన అభ్యర్థులు యరగని వేణు, సాయి, శ్రీహరి, మహేష్, నరేష్ రెడ్డి, గోపి ఉన్నారు.

# కాంతితో క్రాంతి

*కోదాడ రూరల్, (ప్రభాతవార్త :*



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పిలుపు మేరకు శనివారం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జనపనేని కృష్ణారావు ఆధ్వర్యంలో కొవ్వొతులు వెలిగించి చంద్రబాబు నాయుడుకు సంఘీభావం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ ఒరుగంటి ప్రభాకర్, రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు వేమూరి సురేష్, చింతల కొండలు, గౌని శ్రీనివాస్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# యల్లావుల సుధీర్‌కు సన్మానం

*మునగాల, అక్టోబర్ 7, (ప్రభాతవార్త):*



మునగాల మండలం కొక్కిరేణి గ్రామంలో ఇటీవల కానిస్టేబుల్ ఫలితాల్లో నిరుపేద కుటుంబానికి చెందిన యల్లావుల సుధీర్ కుమార్‌కు సివిల్ కానిస్టేబుల్ ఉద్యగం సాధించాడు. అతనికి శాలువాతో సన్మానించడం జరిగింది. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని యువత భవిష్యత్తులో ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, కోదాడ టౌన్ కార్యదర్శి మిట్ట గడుపుల ముత్యాలు, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, ఉపసర్పంచి రావులపెంట బ్రహ్మం, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వట్టెపు చిన్న సైదులు, అత్తర్ పాషా వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ పార్టీ టికెట్ స్థానికేతరులకు ఇవ్వడం పట్ల నిరసన

**-నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశా**

**-బూత్ స్థాయి నుండి మండల స్థాయి వరకు కమిటీలు వేశా**

**-మూడు సంవత్సరాలుగా పార్టీ కోసం పని చేస్తుంటే స్థానికులకు టికెట్ ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేశారు.**

**-బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ ఆవేదన**



*దేవరకొండ ప్రభాతవార్త:*

బహుజన్ సమాజ్ పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర పోషించి గత మూడు సంవత్సరాలుగా బూత్ స్థాయి నుంచి మండల స్థాయి వరకు నాయకులను, కార్యకర్తలను బహుజన సమాజ్ పార్టీ అభివృద్ధి కోసం తయారు చేస్తూ పనిచేస్తున్నానని రామావత్ రమేష్ నాయక్ అన్నారు. ఇటీవల బీఎస్పీ దేవరకొండ నియోజకవర్గం అభ్యర్థిగా నాన్ లోకల్ వ్యక్తిని ప్రకటించడం పట్ల ఆయన తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేస్తూ శనివారం పట్టణంలో ఐబీ నుండి బస్టాండ్ వరకు కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం బస్టాండ్ వద్ద ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014-15 నుండి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆలోచన విధానంలో సేర్వోలో పనిచేస్తున్నామనని, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఉద్యోగానికి రాజీనామా చేసి బీఎస్పీ పార్టీలో చేయడంతో తాను సైతం బీఎస్పీ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూనే ఉన్నానని తెలిపారు. దేవరకొండ నియోజకవర్గంలో గడపగడపకు బీఎస్పీ పార్టీ బలోపేతం కోసం పని చేసినప్పటికీ ఇటీవల బయటి వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ప్రకటించడంతో తనకు తీవ్రమైన అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. దేవరకొండ ప్రాంతంలో నాన్ లోకల్ వ్యక్తులకు టికెట్లు ఇస్తే అభివృద్ధి జరగదని, రాష్ట్ర కమీటీ దేవరకొండ నియోజకవర్గంలో ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థిత్వంలో పునరాలోచన చేయాలని ఆయన తెలిపారు. పార్టీని నమ్ముకొని మూడేళ్లుగా అహోరాత్రులు తన కుటుంబాన్ని సైతం పట్టించుకోకుండా పార్టీ అభివృద్ధి కోసం పని చేశానని, తనలాంటి నాయకుడిని విస్మరించి నాన్ లోకల్ వ్యక్తులకు టికెట్లు ఇస్తే తనను నమ్ముకుని ఉన్న బీఎస్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీకి దూరమయ్యే అవకాశం ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి బాలు నాయక్, పట్టణ అధ్యక్షులు అట్టికేశ్వరం దయాకర్, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు గ్యార యాదగిరి, చింతపల్లి మండల అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య, నేడుగుమ్మ మండల అధ్యక్షులు రావులపల్లి ఆంజనేయులు, చందంపేట మండల అధ్యక్షుడు కేతవత్ మంగూలాల్ నాయక్, పీవీ పల్లి మండల అధ్యక్షుడు ధర్మపురం శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్, కోశాధికారి మాతంగి జాను, నల్ల శ్రీకాంత్, గ్యార సామిల్, అనిల్, అంజి, వెంకట్, శ్రీరాములు, ముడి శ్రీను, రామకృష్ణ, అర్జున్ నాయక్, దత్తు నాయక్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు అనే ఆయుధంతో మహిళా శక్తి నిరూపించండి

**ఆ ముగ్గురు మహిళలు పండుగ రోజు బతుకమ్మ చీరలు కట్టుకోవాలి**

**-సమస్యలపై ప్రశ్నిస్తే కేసులు, అరెస్టులు**

**-బీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై బీజేపీ శ్రేణుల ఫైర్**



*రాజాపేట ప్రభాతవార్త:*

గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని, పేదలను, అర్హులను వదిలఇ ధనవంతులకు బీఆర్ఎస్ కండువా వేసుకున్న వారికి కట్టబెట్టారని ఆగ్రహిస్తూ శనివారం రాజాపేటలో బీజేపీ ఆధ్వర్యంలో మహిళలు భారీగా నిరసన ప్రదర్శన నిర్వహించి తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రదర్శన ప్రారంభించారు. ప్రధాన వీధుల గుండా నినాదాలు చేస్తూ బీజేపీ జెండాలు చేత పట్టుకొని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంఓల మహిళలు తమ బాధను వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వ తీరును, చేస్తున్న అక్రమాలను తెలియజేశారు. మహిళా ఓటు ఎంతో ప్రాధాన్యమైందని, ఓటు అనే వజ్రాయుధంతో కేసీఆర్ ప్రభుత్వం మెడలు వంచి గద్దె దించాలని పాల్గొన్న బీజేపీ నేతలు కోరారు. బతుకమ్మ చీరల పేరుతో నిధుల దుర్వినియోగం జరిగిందని, ముఖ్యమంత్రి కేసీఆర్ భార్య, కల్వకుంట్ల కవిత, గొంగిడి సునీతలు ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలు కట్టుకొని పండుగల్లో పాల్గొనాలని సవాల్ విసిరారు. అధికార పార్టీ చేస్తున్న అక్రమాలు, అన్యా యాలు తప్పులను ప్రశ్నించాలనుకుంటే కేసులు, అరెస్టులు చేస్తున్నారని వి వ రిం చా ర ు. యాదగిరిగుట్ట- రాజాపేట రోడ్డు దుస్థితి వల్ల ప్రజలు ప్రయాణికులు బంధువుల అనేక ఇబ్బందులు పడుతున్నారని, అయిన చీమకుట్టినట్లైనా లేదన్నారు. ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు అయిన ఎదుర్కొంటామని వారు చెప్పారు. ప్రధానమంత్రి పసుపు బోర్డు మంజూరు చేయడం పట్ల తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ప్రధానికి కృతజ్ఞతలు చెబుతూ ఆయన చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మొదటగా రాజాపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రమానికి పూలమాల వేసి ర్యాలీగా బయలు దేరి గాంధీ చౌరస్తా వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఇళ్లు లేని నిరుపేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని, బీసీలందరికీ బీసీ బంధును అమలు చేయాలని, దళితులందరికీ దళితబంధు పథకాన్ని అమలు చేయాలని, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మండల తహసిల్దార్‌కి మెమోరాండం అందజేశారు. రాజాపేట మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు కాయితి బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు కాయితి బాల్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్ధేశ్వర్, రాజాపేట ఎంపీటీసీ దాచేపల్లి రాజు, మండల మహిళా మోర్చా అధ్యక్షులు బూర్గు రాణి, నేమిల సర్పంచ్ మమమత రమేష్, పాల చైర్మన్ గాండ్ల నర్సింగ రావు, బూరుగు శేఖర్ రెడ్డి, గణేష్ నాయక్, బర్మా శ్రీశైలం, పారుపల్లి సంజీవరెడ్డి, చెలమలపల్లి లక్ష్మణ్, మండల నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, బూత్ అధ్యక్షులు, మమిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కానిస్టేబుల్‌గా ఎంపికైన వారికి సన్మానం

*రాజాపేట ప్రభాతవార్త:*

ఇటీవల విడుదలైన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాల్లో రాజాపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన మంగ శిరీష, చామకూర మధు కానిస్టేబుల్‌లుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి శనివారం పోలీస్ ఈవెంట్స్ పరీక్షలకు సన్నద్ధం చేసి, అందులో మెళకువలు నేర్పిన శిక్షకుడు బూడిద దినేష్ వారికి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రాజు, ప్రశాంత్ పవన్, ప్రశాంత్, మల్లేష్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

*గుర్రంపోడ్, అక్టోబర్07, ప్రభాతవార్త:*



నేడు జరగబోయే ముదిరాజ్ ఆత్మగౌరవ సభకు ప్రతిగ్రామము అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యత బలాన్ని ఈ రాజకీయ పార్టీలకు తెలియజేయాలని ప్రతి ముదిరాజ్‌కు తెలియజేస్తూ గుర్రంపోడ్ మండలంలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వెలుగురవి, నారాబోయిన వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మేకల వెంకన్న, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, గుర్రంపోడ్ మండల యువత తరపున కోట్ట నరేష్, రామకృష్ణ తదితరులు హాజరు కావడం జరిగింది.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన బొంతపల్లి అరుణ అనారోగ్యంతో మరణించగా శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. శక్తి కేంద్రాల ఇన్చార్జ్ గుజ్జ రామచంద్రం కటకం నగేష్, మైనార్టీ మోర్చా ఎండి.రహమత్, శెట్టి అశోక్, బూరెల శ్రీనివాస్, భోగ పాండు, గొరెంకల పాండు, గొట్టిపాముల శ్రీనివాస్, బొంగి వీరస్వామి కలిసి వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించారు.

# ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలి

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త*

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని సమిష్టిగా అఖండ మెజార్టీతో మరోసారి గెలిపించాలని నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొణతం సత్యనారాయణరెడ్డిలు కోరారు. శనివారం సాయంత్రం నేరేడుచర్ల పట్టణ బిఆర్ఎస్ పార్ట్ అధ్యక్షునిగా కొణతం సత్యనారాయణరెడ్డి నియమితులైనసందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సన్మానసభలో మాట్ ్లడుతూ పార్ట్, ఎమ్మెల్యే ఆదేశాలను నియమ నిబంధనలు పాటిస్తూ సైనికుడిలాగా పని చేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ రానున్న ఎన్నికలలో గత ఎన్నికల కన్నా ఎక్కువ మెజార్టీతో గెలుపొందాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకు తీసుకెళ్లాలని కోరారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి ని శాలువాలతో, బొకేలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్ ్టణ ఇంచార్ ్జ మన్సూర్ అలీ, మత్స్యసహకార సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, గ్రంథాలయ అభివృద్ధి కమిటి చైర ్మన్ గుర్రం మార్కండేయ, కౌన్సిలర్లు షేక్ బాషా, తాళ్లూరి సాయి, మాజీ మార్కెట్ కమిటిచైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, మాజీ సర్పంచ్ ఆకారపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ నాయకులు ఇంజమూరి రాములు, కొణతం ఆదిరెడ్డి, కుంకు శ్రీనివాసరావు, పోకబత్తిని రాజేష్, తాటికొండ శ్రీరామ్‌రెడ్డి, భరత్, కొప్పు లక్ష్మినారాయణ, బొడ్డుపల్లి సుందరయ్య, బుడిగె చ ంద్రయ్య, వజ్రం చ ంద్రశేఖర్, టి.శ్రీకాంత్, జెట్టి వెంకన్న, లచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ....**

నేరేడుచర్ ్ల పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షునిగా నియమితులైన కొణతం సత్యనారాయణరెడ్డిని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లకుమళ్ల జ్యోతి భిక్షం, మండల ప్రధాన కార్యదర్శి నల్లబోయిన లింగయ ్య, సహకార సంఘం చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి, వస్కుల సుదర్శన్, ఆకుల జగతయ్య, పలె ్లపంగు నాగరాజు, బానోతు బాలు, బుడిగె నాగరాజు, సతీష్, వినాయకరావు, లక్ష్మిరెడ్డి, గిరి తదితరులున్నారు.

# పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలి: సిఐటియు

<u>*తిప్పర్తి, అక్టోబర్07, ప్రభాతవార్త:*</u>

మధ్యాహ్న భోజన కార్మికులకు జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన వేతనాలు ఏరియర్స్‌తో సహా చెల్లించాలని కనీసవేతనం రూ. 26వేలు నిర్ణయించాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కిన్నెర సైదమ్మ పోలగోని యాదమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తిలో మధ్యాహ్న భోజన కార్మికులు పదవ రోజు నిరవధిక సమ్మె సందర్భంగా మాట్లాడుతూ 2022 మార్చిలో ముఖ్యమంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 2వేలు వేతనం పెంచుతున్నట్లు ప్రకటించి నేటికి అమలు చేయలేదని అన్నారు. తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మూడు రోజుల టోకెన్ సమ్మె చేసిన



సందర్భంగా 2023 జులై విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ కమీషనర్ కరుణ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వేతనాలు పెంచుతున్నామని మరోసారి ప్రకటించారు. జీవో నెంబర్ 8 విడుల చేస్తూ పెంచిన 2వేలు వేతనం నేటి నుండి అమలు చేస్తామని ప్రభుత్వాలు ప్రకటనలకే పరిమితమైందని నేటికి అవి ఇవ్వలేదని అన్నారు. అతి తక్కువ పెంచిన రెండువేలతో కలిపి రూ.3వేలు వేతనంతో ఎలా పనిచేయాలని ప్రశ్నించారు. పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కొత్తమెనూ ప్రకారం రేట్లు పెంచి బడ్జెట్ విడుదల చేయాలని అవసరమైన చోట వంట సామాగ్రి సబ్సీడీపై గ్యాస్, కాటన్ యూనిఫామ్స్, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాదబీమా పథకాన్ని స్వచ్చంద సంస్థలకు ఇవ్వాలని ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల నాయకులు రుతమ్మ, బిక్షవమ్మ, రేణుకా, స్వప్న, పద్మ, వెంకటమ్మ,ప్రమీల, కౌసల్య, ఇంద్రమ్మ, నిర్మల,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుంది

## : ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్

<u>*నాగార్జునసాగర్, అక్టోబర్07, ప్రభాతవార్త:*</u>

నాగార్జునసాగర్ విజయ్ విహార్‌లో జనరల్ మెడిసిన్ డాక్టర్ల రాష్ట్ర స్థాయి కాన్ఫరెన్స్‌ను శనివారం ఎమ్మెల్యే భగత్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈకార్యక్రమం రెండు రోజులు జరుగనున్నదని అన్నారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో రాష్ట్ర స్థాయి జనరల్ మెడిసిన్ డాక్టర్ల రాష్ట్రస్థాయి కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వపక్షాన మీ అందరికి హృదయపూర్వక ధన్యవాదాలు అన్ని అన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలకు ఒక మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడం జరిగింది. హరీష్‌రావు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా భాధ్యతలు స్వీకరించిన తర్వాత రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 20వేల మంది డాక్టర్ల వైద్య విద్యను పూర్తి చేసుకొని బయటకు రావడం జరుగుతుంది. వైద్య విద్య పూర్తి చేసిన తర్వాత ప్రతి ఒక్క డాక్టర్



గ్రామీణ ప్రాంతంలోని పేదలకు వైద్య సేవలు అందించాలి. ఈకార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మంద రఘువీర్ బిన్ని, డాక్టర్లు రవీందర్‌రెడ్డి, మాతృనాయక్, పాల్వాయి వెంకట్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తిప్పర్తిలో అద్దంకి నార్కట్‌పల్లి రహదారిపై ఆశా వర్కర్లు రాస్తారోకో

## తిప్పర్తి పోలీస్ స్టేషన్ ముందు ఆశాల నిరసన

<u>*తిప్పర్తి, అక్టోబర్07, ప్రభాతవార్త:*</u>

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు నిర్ణయించాలని సిఐటియు తిప్పర్తి మండల నాయకురాలు మంత్రాల మంగమ్మ, ఆశా వర్కర్ యూని యన్ మండల అధ్యక్షురాలు టి. పార్వతమ్మ, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిప్పర్తిలో ఆశా వర్కర్ల 13వ రోజు సమ్మె సందర్భంగా తిప్పర్తి మండల కేంద్రంలో ఆశా వర్కర్లు అంద్దంకి నార్కట్‌పల్లి రహాదారిపై రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగా మంగమ్మ మాట్లాడుతూ ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లు పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నశించాలని వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన



కల్పిస్తూ అనేక ప్రభుత్వ స్కీములలో సర్వే నిర్వహిస్తూ అనేక ఒత్తిడిలకు గురైతున్న ఆశా వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం నిర్ణయించాలని ఉద్యగ భద్రత కల్పించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని అర్హులైన వారికి సెకండ్ ఏఎన్ఎం ప్రమోషన్లు కల్పించాలని ఈఎస్ఐ, పిఎఫ్, భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు టి.పార్వతమ్మ, పూలమ్మ, పుష్పలత, రవేల సైదమ్మ, రేణుకా, నిర్మల, వెంకటమ్మ, యాదమ్మ, రాజేశ్వరి, ధనమ్మ, స్వప్న, మల్లేశ్వరి, కవిత, జ్యోతి, నాగమ్మ, సునిత,శైలజ, అరుణ, గిరిజ, రమణ, పద్మ, విజయ,చంద్రకళ, వసంత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ చీరలు

## డిండి సర్పంచి మేకల సాయమ్మకాశన్న

<u>*డిండి, అక్టోబర్ 7 ప్రభాతవార్త*</u>

ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు మన సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక అని డిండి గ్రామ సర్పంచి మేకల సాయమ్మకాశన్న పేర్కొన్నారు. శుక్రవారం డిండి పట్టణంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆడపడుచులకు ఇస్తున్న దసరా కానుక చీరలను సర్పంచ్ సాయమ్మ కాశన్న పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బతుకమ్మ చీరల కార్యక్రమంతో నేతన్న జీవితాల్లో ప్రభుత్వం వెలుగులు నింపడం జరిగిందన్నారు.బతుకమ్మ కానుక చరిత్రాత్మకమన్నారు.తెలంగాణ ఆడబిడ్డలకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరుగుతుంది అని ఆమె తెలిపారు. మనదైన సంస్కృతి, ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ జాతికి మాత్రమే సొంతం అని ఆమె అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం అన్ని మతాల పండుగలకు సమ ప్రాధాన్యం ఇస్తుందని,ప్రభుత్వం అందజేస్తున్న బతుకమ్మ చీరలు మన సంస్కృతీ సంప్రదాయాలకు నిలువుటద్దమని ఆమె అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ సతీష్ చంద్ర, లక్ష్మయ్య, కృష్ణమ్మ,జ్యోతి,ఆశా వర్కర్స్,మహిళా మణులు పాల్గొన్నారు.






# మృతుని కుటుంబానికి డిండి యువత చేయూత

<u>*డిండి, అక్టోబర్ 7 ప్రభాతవార్త*</u>



డిండి యువత చేయూత అనే నినాదం తో డిండి గ్రామంలో ఎవరు మరణించిన కుల మత బేధం లేకుండా ప్రతి ఒక్కరికి ఎదో ఒక విధంగా సహకరించాలన్న దృఢ సంకల్పంతో ఈ 21మంది సభ్యులతో ఈ గ్రూప్ ఏర్పడిన విషయం విదితమే. అందులో భాగంగా అల్తాఫ్ మరణించటంతో రూ.పదివేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఈకార్య క్రమంలో పున్న దినేష్, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, ఎ.టి.కృష్ణ, జబ్బు శ్రీశైలం, నూకం వెంకటేష్, పున్న లక్ష్మణ్, గుర్రం రాకేష్ అబ్దుల్ ఖయ్యుమ్, కొట్ర మధు, దుబ్బ రవి,గౌస్,గుర్రం శేఖర్, పులిజాల రమేష్, మునగపాటి శ్రీను,చింతపల్లి నరేష్, బికుమండ్ల రంగయ్య,కటికర్ల లింగమయ్య, నూకం అంజనేయులు,అలీ వెల్డింగ్, రమేష్ గోల్డ్, శ్రీపతి రావు పాల్గొన్నారు.

# పేదింటి కుటుంబానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అపన్నహస్తం

<u>*చిట్యాల, అక్టోబర్07, ప్రభాతవార్త:*</u>



చిట్యాల పట్టణానికి చెందిన అమరోజు కృష్ణ వైద్య అవసరాల నిమిత్తం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను సంప్రదించగా ఎమ్మెల్యే చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 8లక్షలు మంజూరు అయ్యాయి. మంజూరు అయిన చెక్కును శనివారం కృష్ణ కుటుంబ సభ్యులకు అందజేశారు. పేదింటి కుటుంబానికి రూ. 8లక్షల సాయాన్ని అందజేసిన ఎమ్మెల్యేకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, నాయకులు కోమటిరెడ్డి అమరేందర్‌రెడ్డి, అమరోజు వెంకటేశం, కుక్కల మోహన్, గంటా శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

<u>*చిట్యాల, అక్టోబర్07, ప్రభాతవార్త:*</u>

తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న బతుకమ్మ చీరలను స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో కౌన్సిలర్ జడల పూలమ్మ పంపిణీ చేశారు. వార్డు సభ్యులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు తీసుకువచ్చి చీరలను పొందాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య యాదవ్, చెరుకుపల్లి శ్రీశైలం ఉన్నారు.



# పోటీ తత్వంతోనే ప్రతిభ వెలుగులోకి వస్తుంది

నకిరేకల్,అక్టోబర్ 7 ప్రభాతవార్త

పోటి తత్వంతో చదివినప్పుడే యువతలో ప్రతిభ నైపుణ్యం పెగుతుందని వారి సామర్థ్యాలు వెలుగులోకి వస్తాయని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు.శనివారం పట్టణ కేంద్రంలోని ఇందిరానగర్ మహిళా ప్రాంగణం లోని జిల్లా ప్రజాపరిషత్ స్టడీ సెంటర్లో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులను జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డితో కలిసి సన్మానించి మాట్లాడారు.జడ్‌పి స్టడీ సెంటర్‌లో పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలు అన్ని ఏర్పాట్లు చేసినట్లు, గత కలెక్టర్ ఏర్పాటు చేసిన అభ్యర్థులకు మధ్యాహ్నభోజనం కార్య క్రమానికి ఆర్థిక సహాయం అందజేసి కొనసాగి స్తానని హామీ ఇచ్చారు. స్టడీ సెంటర్ అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందజేస్తానని, ఒక లక్ష్యంతో వచ్చి దానిని నెరవేర్చడానికి అభ్యర్థులు శారీరికంగా, మానసికంగ ఆసంసిద్ధులై ఉండాలని ,సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని, జనరల్ నాలెడ్జ్ వంటి అంశాలను తోటి అభ్యర్ధులతో



చర్చించుకుని సబ్జెక్టుపై పూర్తి పట్టు సాధించాలని అన్నారు.ఉద్యోగాలకు ఎంపికైన వారిని స్ఫూర్తిగా తీసుకుని ఎంతో మంది ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సదూపాయాలను సద్వినియోగపరుచుకోవాలని సూచించారు.జడ్పీ సభ్యులకు శిక్షణ ఇవ్వడానికి నిర్మించిన భవనంలోనే గ్రూప్ 4 నుండి సివిల్స్ వరకు స్టడీ మెటీరియల్స్‌ను అందుబాటులో ఉంచి ఈ స్టడీ సెంటర్‌ను ఏర్పాటు చేశామని జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి అన్నారు.క్యూబికల్ క్యాబిన్స్, అన్లైన్ క్లాసులు, వైఫై తదితర సౌకర్యాలను ఉపయోగించు కోవడంతో పాటు జిల్లా పరిపాలనా ధికారి నిధుల నుండి అందిస్తున్న మధ్యాహ్నా భోజ నాలను సద్వినియోగ పరుచుకుని అభ్యర్థులు ఉద్యో గాలలో ఎంపిక కావడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఎక్సైజ్, సివిల్, ఆర్మ్‌డ్ పోలీసు కానిస్టేబుళ్ళుగా ఉద్యోగాలు సాధించిన లయ, లిఖిత, సింధు, రాజిరెడ్డి, ఆంజ నేయులు, సతీష్, అరుణ్ కుమార్ లను వారు సన్మానించారు. అనంతరం దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం భవనాలను పరిశీలించారు. నర్సింగ్ కళాశాల వివరాలు అడిగి తెలుసు కున్నారు. భవన మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపిచాలన్నారు. నిరుపయోగంగా ఉన్న గోదామును మరమ్మత్తు చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జడ్పీ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిప్యూటీ సిఈఓ కాంతమ్మ, డిఎం అనిత, సత్య నారాయణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

చిట్యాలరూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త



గ్రామాలలో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ రత్నం పుష్పమ్మనర్సింహా అన్నారు. గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కీ.శే పానుగుల్ల సైదులుగౌడ్ 16వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి పానుగుళ్ళ సుజాత శ్రీసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శ్రీఆధ్య హాస్పిటల్ హైదరాబాద్ వారి సౌజన్యంతో గ్రామస్థులకు బీపీ, షుగర్ వ్యాధులకు శుక్రవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో సుమారు 370 మందికి వైద్యులు డా. రాకేష్, డా. మోహన్ వైద్యపరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను అందజేశారు. చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి వైద్య శిబిరాన్ని సందర్శించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఎంపీటీసీ దుబ్బ పద్మ కుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, ఆస్పత్రి ఎండి డి.రాజు, ఆసుపత్రి సిబ్బంది మౌనిక, పావని, రాజు, క్రాంతి, నాయకులు మారగోని శివశంకర్‌గౌడ్, అంతటి శ్రీనివాస్, బొడిగె సైదులు గౌడ్, బొడిగె బాలరాజు గౌడ్, పానుగుల్ల వెంకటేశం, బుస్సు లింగస్వామి, కత్తుల లింగస్వామి, పానుగుల్ల పవిత్ర, కుంభం భాషయ్య, బొడిగె బక్కశెట్టి, నిర్వాహకులు అంజన్‌కుమార్, బొడ్డు శ్రీనివాస్ , బొడ్డు స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెలు విజయం సాధించారు

చిట్యాల రూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త



పేదరికానికి చదువు అడ్డుకాదని కష్టపడితే ఏదైనా సాధించగలం అని నిరూపించారు చిట్యాల మండలం లోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబం లోని పిల్లలు. తెలం గాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు బుధవారం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలలో గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ ఉయ్యాల అంజయ్యగౌడ్ సరస్వతీ దంపతుల కుమారుడు ఉయ్యాల ప్రవీణ్ గౌడ్, కుమార్తె ఉయ్యాల నందిని పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. అంజయ్య డ్రైవర్ గా పనిచేస్తూ కుమారుడు, కూతురిని చదివించాడు. అదే గ్రామంలోని ఓ పాఠశాలలో చదివిన వారు లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదివారు. ప్రవీణ్ 2020లో టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ గా ఎంపికయ్యాడు. తన మార్గ నిర్దేశంలో చెల్లె నందిని సన్నద్ధం అయ్యారు. చెల్లితో కలిసి మళ్ళీ పరీక్ష రాసిన ప్రవీణ్ ఏఆర్ కానిస్టేబుల్ కి అర్హత సాధించాడు. ఒకే కుటుంబానికి చెందిన వీరికి ఒకేసారి కానిస్టేబుల్ ఉద్యోగాలు రావడంతో ఆ కుటుంబమంతా ఆనందంతో ఉప్పొంగిపోతుంది. పోలీసు ఉద్యోగాలు సాధించడం పట్ల గ్రామస్తులు, కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తు, వారిని అభినందించారు.

## నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి

**చిట్యాల, అక్టోబర్07, ప్రభాతవార్త:** వానాకాలం సీజన్‌లో పత్తి కొనుగోలు రైతులు సిసిఐ నిబంధన మేరకు నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి మద్దతు పొందాలని మార్కెట్ కమిటి కార్యదర్శి జానయ్య తెలిపారు. కనీస మద్దతు ధర రూ.7020 పొందాలంటే రైతులు తమ బ్యాంకు ఖాతాకు ఆధార్ వేలిముద్ర బయోమెట్రిక్ కలిగి ఉండాలని తెలిపారు. బ్యాంకు ఖాతాకుఆధార్ లింకు ఉన్న రైతుల నుండి మాత్రమే సిసిఐ పత్తి కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతు నుండి పత్తి కొనుగోలు చేసిన తర్వాత వ్యక్తిగత ఖాతాకు సిసిఐ డబ్బులు జమ చేస్తాయని తెలిపారు.

## వెంకటయ్య మృతి పట్ల సంతాపం, ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి,అక్టోబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చెన్నారపు వెంకటయ్య ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతూ శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాజి ఎంపిటిసి కోమటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి నర్సిరెడ్డి, మాజి సర్పంచ్ చిరుమర్తి యాదయ్యలు 75 కిలోల బియ్యం వితరణ చేశారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెల్లెంల గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సోమనబోయిన యాదయ్య, చెరుపల్లి రఘుపతి, శిరసనవాడ వెంకటేశ్వర్లు, చిరుమర్తి నరసింహ, సీనియర్ నాయకులు బత్తుల సదానందం, బొడిగె యాదయ్య, మంద లింగయ్య, మేడి వెంకన్న, మైల యాదయ్య, అంజయ్య, బొడిగె స్వామి, చిరుమర్తి వెంకటేశ్, మైల సైదులు, బింగి శ్రీను, చిరుమర్తి ఉపేందర్, రమేశ్, బొప్పాని జని, చాడ రాజు,గణేష్,సుమన్,కృష్ణయ్య, లింగస్వామి,బాబు,మచ్చగిరి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# నకిరేకల్ వార్త

## ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి,అక్టోబర్ 7 ప్రభాతవార్త



మండలంలోని ఎనుగుల దోరి గ్రామానికి చెందిన మహేశ్వరం దుర్గయ్య అకాల మరణం చెందగా స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య శనివారం ఆయన మృదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన వెంట ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, ఎంపిటిసి మేకల రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

నకిరేకల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త



నకిరేకల్ పట్టణంలో రూ.26 కోట్లతో చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులలో భాగంగా మెయిన్ సెంటర్ లో జంక్షన్ , డివైడర్, ఫుట్ పాత్ పై టైల్స్ ఏర్పాటు పనులను శనివారం అధికారులతో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ 150 కోట్ల నిధులతో సుందరంగా తీర్చిదిద్దుతున్నామని, సువిశాల రోడ్లు, మురుగుకాల్వల నిర్మాణం చేపడుతున్నామని అన్నారు.సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సిఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి గార్ల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.అనంతరం నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో మండలానికి చెందిన ముగ్గురు లబ్దిదారులకు షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.

## కష్టపడ్డాడు... ఉద్యోగం సాధించాడు

చిట్యాల రూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామానికి చెందిన పాకాల రామకృష్ణ రెక్కాడితే కాని డొక్కాడని నిరుపేద కుటుంబం. గత పదేళ్ల క్రితం తండ్రి స్వామి మృతి చెందాడు. తన తల్లి పద్మతో కలిసి కుల వృత్తిని నమ్ముకొని ఇంటి వద్దనే కుండలు తయారీ చేస్తూ జీవనం కొనసాగించేవాడు. డిగ్రీ పూర్తి చేసిన రామకృష్ణ ఇంటివద్దనే పట్టుదలతో చదివి కానిస్టేబుల్ పరీక్ష రాశాడు. ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ తుది ఫలితాలతో టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ గా అర్హత సాధించారు. పేదరికానికి చదువు అడ్డుకాదని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించాడు. ఉద్యోగం సాధించడం పట్ల ఆగ్రామస్తులు, స్నేహితులు, అభినందనలు తెలిపారు.

# గొర్రెల పంపిణీలో కొర్రి పెట్టిన పశు వైద్యాధికారి

## ధర్నా చేసి లబ్దిదారులు



**మర్రిగూడ, 7అక్టోబర్, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెల పంపిణి కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి లబ్దిదారులకు కొర్రిపెట్టారు. దీంతో లబ్దిదారులు ముందు ధర్నాకు దిగారు. మర్రిగూడ మండలం శివన్న గూడెం పశువైద్య కేంద్రంలో ఈ సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... నామాపురం గ్రామానికి చెందిన లబ్దిదారులు సంవత్సరం క్రితం ఉచిత గొర్రెల పంపిణికి ధరకాస్తు చేసుకుని ప్రతి ఒక్కరూ 43,750రూపాయల చొప్పున చెల్లించినట్లు ,ప్రతి యూనిట్‌కు 10వేల రూపాయల చొప్పున కమ్యూటిహాల్ నిర్మాణం పేరుతో ఇప్పటివరకు 7లక్షలు వసూలు చేసినట్లు బాధితులు తెలిపారు. తమతోపాటు ధరఖాస్తు చేసుకున్న 70మందికి పైగా యూనిట్లకు గొర్రెల పంపిణి జరిగిందని, బాధితులు గ్రామానికి చెందిన జనగోని జంగయ్య ఫకీరు ,గుండెబోయిన ఉశయ్య, ముత్యాల మల్లయ్య, జెనిగల సోమయ్య, కృష్ణయ్య, బాల మల్లేష్, వంగూరి శిరాజులు అన్నారు. ఈ విషయంపై కార్యాలయంలో డాక్టర్ పాల్‌ను నిలదీశారు. అనంతరం పశువైద్యకేంద్రంముందు డాక్టర్ పాల్‌ను సస్పెండ్ చేయాలని బాధితులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగా, అధికారపార్టీకి ఏజెంటా అని నిలదీశారు. తక్షణమే జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై డాక్టర్‌పాల్‌ను వివరణ కోరగా, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ చెప్పినట్టుగా ఆగ్రామానికి చెందిన జాబితాకు గొర్రెలు మంజూరు అవుతాయని ఈ విషయం గ్రామానికి చెందిన తోటకూరి శంకర్‌ను అడగాలన్నారు. గొర్రెల పంపిణి జరగని బాధితులు బిజెపి కార్యకర్తలమని చెప్పడం కొసమెరుపు.

**కమ్యూనిటి భవన నిర్మాణం :** కమ్యూనిటి భవన నిర్మాణానికి మునుగోడు ఎమ్మెల్యే అభివృద్ధి నిధుల కింద 5లక్షలు మంజూరు అయినట్లు పిఆర్ ఏఈ యశ్వంత్ ప్రభాతవార్తకు తెలిపారు.

# ఆర్థిక వనరుల సేకరణపై నిఘా పెట్టిన ఐటీ శాఖ

## -పలు రియల్ ఎస్టేట్ సంస్థల నిర్వాహకులపై దృష్టి




**గుండాల, ప్రభాతవార్త :** త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు సేకరిస్తున్న ఆర్థిఖ వనరుల సేకరణపై ఐటీ శాఖ ప్రత్యేక కూపీ లాగే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ప్రధానంగా యాదాద్రిభువనగిరి జిల్లాలో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఎన్నికల నిర్వహణలో భాగంగా ఖర్చు చేయడానికి కావాల్సిన ఆర్థిక వనరులను ఏయే సంస్థల ద్వారా ఎలా పోగు చేస్తున్నారో అందుకు గల వివరాలపై గత 15 రోజులుగా ఐటీ శాఖ దృష్టి సారించి కూపీలాగే ప్రయత్నంలో నిమగ్నమైనట్లు సమాచారం. ఇటీవల విపక్ష పార్టీల నుండి పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఎన్నికల్లో ఖర్చులు చేయడానికి ఆర్థిక వనరులను సమీకరించే ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నారని, ఐటీ శాఖ అధికారులకు సమాచారం అందింది. ఇందులో భాగంగా ఐటీ శాఖ అధికారులు ఏ ఏ సంస్థలు, ఏయే వ్యక్తుల ద్వారా డబ్బులు సమీకరణలు జరుగుతున్నాయో, వాటి తీగలాగే పనిలో నిమగ్నమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థులు ఇప్పటి వరకు రియల్ ఎస్టేట్ రంగంలో సంపాదించిన ఆర్థిక వనరులతో పాటు స్థిర, చర ఆస్తులను అమ్మె పనిలో నిమగ్నమయ్యారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఆర్థిక వనరులు గట్టిగా ఉంటేనే తాము గెలవబోతామని ధీమాలో ఉన్న ఒక పార్టీ అభ్యర్థి తన బినామీ పేరిట ఉన్న జాయింట్ ఆస్తులను క్రయవిక్రయాలను కొనసాగిస్తున్నట్లు సమాచారం ఐటీ శాఖలోని కీలక అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు వెళ్ళినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం తెలుస్తుంది. ఇదిలా ఉంటే ఇటీవల రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర ఎన్నికల కమీషన్ ఓటర్‌లను ప్రలోభ పెట్టకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన తరుణంలో ఐటీ శాఖ డబ్బులు భారీ మొత్తంలో తరలించకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తుంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తమ ఆర్థిక వనరులను ఏ యే రంగాల నుండి సమీకరణాలు చేస్తున్నారో కూపీ లాగడంతో పాటు స్థిరా, చర ఆస్తులను ఎవరెవరు పేరిట మార్పిడిలు జరుగుతున్నాయో గమనించడానికి ఐటీ శాఖ ప్రత్యేక నిఘా వేసి సమాచారం సేకరించే పనిలో ఉన్నట్లు సమాచారం. రాజధానికి సమీపంలోనే యాదాద్రి భువనగిరి జిల్లా ఉండడంతో జిల్లా పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయడానికి విపక్ష పార్టీలకు చెందిన నాయకులు సైతం పోటీ చేసి గెలుపొందాలని గట్టి కసరత్తు చేస్తున్నారు. ఇందుకు ప్రధానంగా ఆర్థిక వనరులను బలంగా వెచ్చించాల్సి ఉంటుండడంతో చేతులు కాలాక ఆకులు పట్టుకోకుండా ముందే ఆర్థిక వనరులను భారీ మొత్తంలో పోగు చేసుకోవాలని ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో నాలుగు అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో ఆలేరు నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అనేకమంది పోటీ పడుతున్నారు. దీనికి అంతటికి ప్రధాన కారణం యాదగిరి శ్రీలక్ష్మినరసింహాస్వామి ఆలయం ఎంతో అభివృద్ధి వైపు పరుగులు తీయడంతో దానికి సమీపంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం ఊపు అందుకోవడమే ప్రధాన కారణమని తెలుస్తుంది. పోటీ చేయడానికి తనకు టిక్కెట్ అవకాశం రాకుండా అడ్డుకుంటే తమకు అవకాశాలు రాకపోయినా పరువాలేదు కానీ తన ప్రత్యర్థి మాత్రం ఎట్టి పరిస్థితల్లో గెలవద్దంటూ అందుకు గల ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోబోమంటూ నిర్మోహమాటంగానే తేల్చి చెపుతుండడంతో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ప్రధానంగా ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని ఆలోచనలతో ఇప్పటికే పక్కా ప్రణాళికలతో బరిలో ఉండే అభ్యర్థులతో నమ్మకంగా వ్యవహరిస్తున్న వ్యక్తులను తమ వైపు మలుచుకునే ప్రయత్నాల్లో టిక్కెట్ ఆశించి భంగపడే వ్యక్తులు నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా కేంద్ర ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు నిబంధన విరుద్దంగా డబ్బును దారి మళ్ళించే వ్యక్తులపై ఉక్కుపాదం మోపేందుకు అధికార పార్టీ యంత్రాంగం ఇప్పటికే పక్కా ప్రణాళికను రూపొందించినట్లు సమాచారం.

# కెసిఆర్ హయాంలో సర్వాంగసుందరంగా గ్రామాలు : ఎమ్మెల్యే



**చందంపేట, 7అక్టోబర్, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో గ్రామాలు సర్వాంగసుందరంగా రూపుద్దిద్దుకుంటున్నాయని దేవరకొండ ఎమ్మెల్యే ,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం చందంపేట మండలం ఫకీర్‌నాయక్ తండాలో 80లక్షల రూపాయలతో చేపడుతున్న బిటిరోడ్డు పనులకు, మనవత్ తండాలో రూ.26.10 లక్షలతో , పొల్లేపల్లి గ్రామంలో రూ.28లక్షలతో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంకులను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మన ఊరు మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చందంపేట మండలం గన్నేర్లపల్లిలోరూ.40లక్షల అభివృద్ధి పనులకు, ధర్మాతండాలో రూ.1.12కోట్లతో, బండకింది తండాలోరూ1.60కోట్లతో ,దుబ్బ తండాలో రూ.3.20 కోట్లతో చేపడుతున్న బిటి రోడ్డు పనులకు ,బొల్లారంగ్రామంలో రూ.60లక్షలతో , మోత్యాతండాలో రూ.60లక్షలు, తెల్దేవరపల్లి గ్రామంలో రూ.95లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న రైతు భీమా, రైతు బంధు, 24గంట ఉచిత కరెంటు, రైతువేదిక తదితర అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంఅన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నున్సవత్ పార్వతి చందునాయక్, జెడ్పీటిసి నేనావత్ బుజ్జి లచ్చిరాం, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు ముత్యాల సర్వయ్య, మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు యసాని రాజవర్ధన్‌రెడినడ, రైతుబంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజి అధ్యక్షుడు కేతావత్ లక్ష్మణ్ నాయక్, రమావత్ మోహన్‌కృష్ణ, గోసుల అనంతగిరి, సర్పంచులు కొర్ర మంగమ్మ రమేష్, కేతావత్ పాపా నాయక్, అర్జున్ సింగ్, నేనావత్ దేవా, కేతావత్ నెహ్రూ, శ్రీను, రవి, నగిళ్ల మహేష్, శంకర్, వెంకటయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే

# కులవృత్తులకు భరోసా

**ప్రభాతవార్త సూర్యాపేట :** కులసంఘాలు, వ్యాపార వృత్తులకు జీవం పోసింది, కులవృత్తులకు భరోసా ఇచ్చింది సబ్బండవర్గాలకు ఆర్థిక చేయూతనిచ్చింది బిఆర్ఎస్‌ప్రభుత్వమేనని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని కేసారం సమీపంలో భట్రాజు సంఘ కమ్యూనిటీ హాల్, మేదరి సంఘం, రజకసంఘం కమ్యూనిటీ హాల్ మొబైల్ షాప్ అసోసియేషన్ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. అన్ని కులాలకు, మతాలకు సమన్యాయం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు వృత్తిదారులకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. కరువు కాటకాలతో ఇబ్బందులు పడ్డ సూర్యాపేట ప్రజలు నేడు దేశానికే అన్నం పెట్టే ప్రాంతంగా అవతరించిందన్నారు. ఎన్నో సమస్యలను జిల్లాలో పరిష్కరించుకోగలిగామన్నారు. ఆయా కులాల వారు వివిధ కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ఈ భవనాలు తోడ్పడుతాయన్నారు. సబ్బండ వర్గాలకు రాజకీయ పదవులు ఇచ్చి సముచిత ప్రాధాన్యత కల్పించింది ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి జరుగుతుందన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

## అదనపు కలెక్టర్ శ్రీనివాస్



**త్రిపురారం, 7అక్టోబర్, ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా శనివారం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని చెన్నాయిపాలెం, వస్రాంతండా, కాపువారిగూడెం, బడాయిగడ్డ, సత్యం పాడుతండా, నచ్చాతండా తదితర పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడి మౌలిక సదుపాయాలపై సమీక్షించారు. ఓటరు తుది జాబితీఆలో అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు అయ్యారా, ,తుది జాబితా ప్రదర్శనపై అభ్యంతరాలు తదితర అంశాలను స్థానిక బూత్ స్థాయి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ సొంత గ్రామ పంచాయతీలోని పోలింగ్ కేంద్రంలోని జాబితా ఆయన పేరున ఉన్నదా లేదా అనే విషయంపై స్థానిక బిఎల్వోలను ఆరా తీశారు. ఎన్నికల విధులలో ఎలాంటి అలసత్వం లేకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికల కమీషన్ మార్గనిర్దేశాల మేరకు అధికారులు , సిబ్బంది వ్యవహరించాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ గాజుల ప్రమీల, నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, కూతాటి చంద్రశేఖర్ , తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన



**చందంపేట, 7అక్టోబర్, ప్రభాతవార్త:**

ధరణి పోర్టల్‌లో పెండింగ్ ధరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్వి.కర్ణన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ చందంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ధరణి పోర్టల్‌లో భూసంబందిత సమస్యలు చందంపేట మండలంలో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీదేవితో సమీక్షించారు. అనంతరం చందంపేట పిహెచ్‌సిని తనిఖీ చేశారు. ఆరోగ్య మహిళ కార్యక్రమంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడారు. ఏఎన్‌సి చెకప్‌కు వచ్చే మహిళలకు తప్పనిసరిగా భోజనం అందించాలన్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్‌డివో శ్రీరాములు, ఇరిగేషన్ ఏఈ , అధికారులు తదితరులు ఉన్నారు.

# కేసీఆర్ పాలనలోనే తెలంగాణ స్వర్ణ యుగం : మంత్రి జగదీష్ రెడ్డి





**సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త:** కేసీఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రం స్వర్ణ యుగంగా మారిందని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట మండల పరిధిలోని కెసారం సమీపంలో బ్రాహ్మణ సంఘ కమ్యూనిటీ హాల్, మేదరి సంఘం, రజక సంఘ కమ్యూనిటీ హాల్, మొబైల్ షాప్స్ అసోసియేషన్ భవన్ నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేశారు. అన్ని కులాలకు మతాలకు సమన్యాయం కల్పిస్తున్న కేసీఆర్, ఆయా కులాల, వృత్తుల వారి ఆత్మగౌరవం పెంచేందుకు సంక్షేమ భవనాలు కమ్యూనిటీ హాల్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. కుల వృత్తిదారులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. కులవృత్తులకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు శ్రమిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అందులో భాగంగానే వృత్తిదారులకు రూ.1లక్ష చొప్పున ఆర్థికసాయం అందిస్తుందని చెప్పారు. రాష్ట్రం ఏర్పడక ముందు కరువు కాటకాలు దరిద్ర్యాయాలకు అలమటించిన సూర్యాపేట జిల్లా కేసీఆర్ పాలనలో దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా అవతరించిందన్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో సూర్యాపేటలో ప్రజలను వేదిస్తున్న అనేక సమస్యలను పరిష్కరించుకోగలిగామని అన్నారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు బాగుంటేనే, అదొక మంచి సమాజం అవుతుంది అని నమ్మే కేసీఆర్ కుల వృత్తి సంఘాలకు సంక్షేమ భవనాలను నిర్మాణానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ స్వర్ణయుగం వస్తుందని అన్నారు. చైతన్యవంతమైన సూర్యాపేట ప్రజలు అన్ని రంగాల్లో ఐక్యంగా ముందుకు వెళ్తున్న శుభ సందర్భంగా వారి చైతన్యాన్ని మరింత ప్రోత్సహించేందుకు వర్గాల వారిగా ఆయా కార్యక్రమాలను మంచి వాతావరణంలో నిర్వహించుకోవడానికి గాను సంక్షేమ భవనాలు ఉపయోగపడతాయని తెలిపారు. సబ్బండ వర్గాలకు రాజకీయంగానూ పదవులిచ్చి సముచిత గౌరవం ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి లబ్ది చేకూరిందని అన్నారు. అందరి బాగు కోరే కేసీఆర్‌ను మరో మారు ఆశీర్వదించి జరుగుతున్న అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## సీఎం అల్పాహార పథకం అమలు తనిఖీ చేసిన : కలెక్టర్



**దేవరకొండ ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా మెనూ ప్రకారం ఉదయం పోషకాహారం అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ ఆదేశించారు. శనివారం దేవరకొండలో ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి అల్పహార పథకం అమలు తీరు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అల్పాహారం సిద్ధం చేస్తున్న తీరును పరిశీలించి, మెనూ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం కూడా సక్రమంగా అందించాలని అన్నారు. దేవరకొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అల్పాహారం చేస్తున్న విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఇంట్లో తిన్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఎలా వుంది అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పరిశుభ్రత, ఆరోగ్యకర వాతావరణంలో పాటిస్తూ పోషక ఆహారం అందించాలని, త్రాగునీరు అందించాలని అన్నారు. వంట ఏజెన్సీ సమస్య లేకుండా చూడాలని ఆర్డీఓను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్‌డిఓ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# మానువుని మనుగడకు ఆధారం జీవవైవిధ్యం



–స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వీరారెడ్డి


**భువనగిరి, ప్రభాతవార్త :** జీవవైవిధ్యం ప్రకృతి ఇచ్చిన వరమని, మానవుని మనుగడకు ఆధారమని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు, జీవ వైవిధ్య చట్టం 2002 ప్రకారం జీవ వైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర, కార్యాచరణ విధానాలు, అడవులు, పర్యావరణ పరిరక్షణ, గిరిజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనాలు, పశుసంవర్ధకం, వైద్యం తదితర సంబంధిత ప్రభుత్వ శాఖలతో జీవ వైవిధ్య కమిటీల పాత్ర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ సర్పంచ్‌లను ఉద్దేశించి మాట్లాడుతూ .. జీవ వైవిధ్యం ప్రకృతి ఇచ్చిన వరమని, అది మానవుని మనుగడకు ఆధారమన్నారు. జీవవైవిధ్యం అంటే పర్యావరణంతో సహా ప్రకృతిలోని జీవరాసులన్నీ కలిసి ఉన్న విధానమే జీవవైవిధ్యమని, దానిని కాపాడుకోవడం మన తక్షణ కర్తవ్యమని, ప్రకృతి మనకు అన్నింటిని సమకూరుస్తుందని, మనం ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. అడవుల వలన మనకు ఎంత ఉపయోగమున్నదో మన అందరికి తెలిసిన విషయమేనని, ముఖ్యంగా వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్ గ్రహించి ప్రాణవాయువైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయని, వాతావరణాన్ని వేడి నుండి కాపాడి వర్షాలను కురిపిస్తాయని, వరదలను నిరోధించి మానవునికి కావాల్సిన ఎన్నో అవసరాలను తీరుస్తాయని, మన దేశంలోని అడవులు ఎంతో జీవవైవిధ్యానికి పెట్టింది పేరని, జీవ వైవిధ్యాన్ని అంతరించకుండా పరిరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో జీవ వైవిధ్య సంస్థ రాష్ట్ర కో.ఆర్డినేటర్ డా.శిల్పిశర్మ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి సి.హెచ్.కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని హుండీ ఆదాయం రూ.1,69,83,021



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో భక్తులు సమకూర్చిన హుండీలలోని ఆదాయాన్ని శనివారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి ఆధ్వర్యంలో కొండకింద గల సత్యనారాయణస్వామి వ్రత మండపంలో దేవస్థాన సిబ్బంది లెక్కించారు. ఈ సందర్భంగా దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి మాట్లాడుతూ .. శ్రీస్వామి వారి హుండీ ఆదాయం గత 24 రోజుల నుండి రూ.1,69,83,021లు సమకూరిందని, వీటిలో మిశ్రమ బంగారం 177 గ్రాములు, మిశ్రమ వెండి 2.5 కేజీలు ఉన్నట్లు వెల్లడించారు. అదేవిధంగా విదేశీ రూపాయలైన అమెరికా డాలర్లు 253, యూఏఈ థిరామ్స్ 75, ఆస్ట్రేలియా డాలర్స్ 80, కెనడా డాలర్స్ 40, మలేసియా 1, ఇంగ్లాండ్ 10, నేపాల్ 110, సౌది అరేబియా 10, కువైట్ 3, ఇస్రేల్ 20, థాయ్‌భట్ 100లు సమకూరినట్లు కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి వెల్లడించారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే నోముల భగత్



**నాగార్జునసాగర్, అక్టోబర్07, ప్రభాతవార్త :** నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సిఎం కెసిఆర్ ఆదేశానుసారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు అధికారులతో కలిసి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ శనివారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 9 సంవత్సరాలలో వరుసగా క్రమం తప్పకుండా 8 సంవత్సరాలు రెండు పంటలకు నీటిని ఇచ్చామని ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల వల్ల నీటి విడుదల ఆలస్యమైనప్పటికి జిల్లాకు సంబంధించినటువంటి ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి రైతుల సమస్యలను సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళినవెంటనే రైతులను కాపాడలనే ఉద్దేశంతో నీటిని విడుదల చేయుటకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. అనంతరం నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎస్.ఈ నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ రోజుకు 0.5 టిఎంసి చొప్పున పది రోజుల పాటు ఐదు టిఎంసిల నీటిని ఎడమ కాలువ ద్వారా మొదటి జోన్ రైతులకు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మున్సిపల్ చైర్మన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్‌లు జువ్వాజీ వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, రాష్ట్ర నాయకులు బ్రహ్మారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ బీన్స్, కో ఆప్షన్ మెంబర్ బషీర్, మార్కెట్ డైరక్టర్ రాజేష్ నాయక్, సర్పంచ్ సలహాదారులు పాల్తి శంకర్ నాయక్, ఎస్సీ నాగేశ్వర్‌రావు, ఈఈ మల్లికార్జున్, డిఈ శ్రీనివాస్, ఏఈ కృష్ణయ్య, ఎన్ఎస్‌పి అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పలు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపి బడుగుల లింగయ్య యాదవ్

**కేతేపల్లి, అక్టోబర్ 07, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం భీమారం గ్రామంలో రూ. 40లక్షలతో నిర్మించనున్న పలు సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి రూ.20లక్షలతో నిర్మించనున్న జనరల్ కమ్యూనిటి హాల్ నిర్మాణ పనులకు రాజ్యసభ సభ్యులు ఎంపి మరియు సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ పలు నిర్మాణకార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, భీమారం గ్రామ సర్పంచ్ బడుగుల శ్రీనివాస్ యాదవ్ కలిసి పంపిణీ చేశారు.



# గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం

**నిడమనూరు, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామీణ క్రీడలను, క్రీడాకారులను ప్రోత్స హిస్తూ వారిలో నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సకల సదుపాయాలు కల్పిస్తుందని ఎంపిపి బొల్లం జయమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 29 గ్రామపంచాయితీల్లోని గ్రామీణ క్రీడా ప్రాంగణాలకు ప్రభుత ్వం అందజేస్తున్న క్రీడా కిట్లను ఎంపిపి జయమ్మ ఎంపిడివో ప్రమోద్‌కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు, క్రీడాకారులను ప్రోత ్సహించి వారిలో ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి వారి ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి వారు నిరంతరం సాధన చేసుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. గ్రామీణ క్రీడాకారులు ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ క్రీడల్లో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు.



ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్, టెన్నికాయిట్, స్కిప్పింగ్, డంబెల్, డిస్కస్‌త్రో, టీ షర్టులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోలే డేవిడ్, వైస్ ఎంపిపి బైరెడ్డి వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌లు కేశ శంకర్, శివమారయ్య, కొండా శ్రీనివాస్‌రెడ్డి, బొల్లం రవి, గుడిసె శంకర్, రాజు, రీబ్కా రాజు, ప్రణయ్, ఎంపీవో రామలింగయ్య, కార్యదర్శి సుజాత, మధు, లింగయ్య, రమేష్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జానారెడ్డిపై అర్ధరహిత ఆరోపణలు మానుకోవాలి

**త్రిపురారం,7అక్టోబర్,ప్రభాతవార్త:**

ఏఐసిసి సభ్యులు,మాజి మంత్రి కుందూరు జానారెడ్డిపై ఎమ్మెల్యే నోముల భగత్ చేసిన అర్ధరహిత ఆరోపణలను ఖడింస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ సంయుక్త కార్యదర్శి ఆలంపల్లి జానయ్య తెలిపారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శుక్రవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జానారెడ్డిని ఉద్దేశించి ఆయన మాట్లాడిన మాటలను ప్రజా స్వామ్యవాదులంతా ఖండించాలన్నారు. నియోజవకర్గ అభివృధినద ఆయన హయాంలోనే జరిగిందని ,దీర్ఘకాలికి ప్రయోజనాల దృష్ట్యా చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో నియోజకవర్గ పలు రంగాలలో అభివృద్ధి పథంలో నిలిచిందన్నారు. బిఆర్ఎస్ నాయకుల మాటల గారడీకి ప్రజలు మోసపోకుండా అభివృద్ధి ప్రధాత జానారెడ్డికి



అండగా నిలవాలన్నారు. ఆయన వెంట నాయకులు అనుముల వెంకట్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు చిలుముల శీను, ఉప సర్పంచ్ పిబి శీను, అంజిరెడ్డి, సాంబయ్య, తదితరులు ఉన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని రాస్తారోకో

**వేములపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

ఆశా వర్కర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో అద్దంకి నార్కెట్‌పల్లి రహాదారిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు రొండి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి సమస్యలు పరిష్కరించాలని ఎన్నో ధర్నాలు, వినతిపత్రాలు సమర్పించినప్పటికి పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశాలు గత 16 సంవత్స రాల నుండి ప్రజలకు సేవ చేస్తున్న నామమాత్రంగా 9750రూపాయలు, నామమాత్రపు పారితోషికం ఇస్తూ పాలకులు వెట్టి చాకిరి చేయించుకుంటున్నారన్నారు. ఆశావర్కర్లందరికి కనీస వేతనం రూ.18వేలు అందించాలని గ్రామాలలో ్ల వ్యాధులు, టిబి పేషంట్లు, ఎయిడ్ ్స రోగుల పరిశీలన, గర్భిణీ స్త్రీల గుర్తింపు వంటి ప్రభుత్వాలకి సంబందించిన వివిధ కార్యకలాపాలను అమలు



చేయిస్తున్నారన్నారు. ఆశా వర్కర్లకు అరు ్లైన వారికి జిఎన్ఎం, ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కోడిరెక్క వెంకన్న, వడ్డగాని సైదులు, ఆశావర్కర్లు విఘ్నేశ్వరీ, సుజాత, మణెమ్మ, కోటమ్మ, కవిత, దేవకమ్మ, రజిత, రేణుక, గోవర్ధన్, సరిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీస్ నియామక మండలి(టిఎస్ఎల్‌పిఆర్‌బి)( ఇటీవలే విడుదల చేసిన కానిస్టేబుల్ తుది రాత పరీక్షల ఫలి తాల్లో మిర్యాలగూడ పట ్టణానికి చెందిన ఎన్‌బిఆర్ ఫౌం డేషన్ విద్యార్థులు సత్తా చాటారు. మొత్తం 20 మంది సివిల్, ఎఆర్ విభాగాల్లో ఎంపిక కాగా, ఒకరు ఎఆర్ ఎస్‌ఐగా ఎంపికయ్యారు.



ఎంపికైన వారు శనివారం పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థలను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కానిస్టేబుల్‌గా ఎంపికైన వారిని ఎమ్మెల్యే భాస్కర్‌రావు, సిద్ధార్థలు అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కష్టపడి చదివి విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ బైరం బుచ్చయ్య(సంపత్), మాజీ ఎఎంసి చైర్మన్ చిట్టిబాబు, ఉపాధ్యాయులు సైదులు, వెంకటరత్నం, గుండ్ల శ్రీకాంత్‌చారి, పోలగాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే భాస్కర్‌రావు

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలను శనివారం స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ప్రారంభించారు. ప్రజారోగ్యశాఖ నిధులు రూ.1కోటి వ్యయంతో 7వ వార్డు బాపూజీనగర్‌లో నూతనంగా నిర్మించిన వైకుంఠదామాన్ని మున్సి పల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం తాళ్లగడ్డలో ఎస్‌డిఎఫ్ నిధులతో నూతన సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), కౌన్సి లర్లు కొమ్మన నాగలక్ష్మి, ఉదయ్‌భాస్కర్, మాజీ కౌన్సి లర్ సందేషి అంజన్‌రాజు, బిఅర్ఎస్ నాయకులు పునాటి లక్ష్మినారాయణ, ఐల వెంకన్న, భీమ్లానాయక్, గొంగిడి సైదిరెడ్డి, మొండికత్తి లింగన్న, బిఅర్ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, కాంట్రాక్టర్ వింజం శ్రీధర్‌తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త



# బతుకమ్మ చీరల పంపిణి

**త్రిపురారం,7అక్టోబర్,ప్రభాతవార్త:**

మండలంలోని చెన్నాయిపాలెం,అంజనాపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం బతుకమ్మ చీరలను ఎంపిపి అనుముల పాండమ్మ, జెడ్పిటిసి దనావత్ భారతి,స్థానిక సర్పంచ్ నామా రాజు,అవిరెండ్ల వీర య్యలతో కలిసి పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెల ంగాణ ప్రభుత్వం మహిళలకు బతుకమ్మ పండుగ కానుకగా చీరలను పంపిణి చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గజ్జెల నారాయణమ్మ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, మాజి సర్పంచ్‌లు మైలారుశెట్టి సైదయ్య, కొనకంచి లక్ష్మయ్య, ఉప సర్పంచ్ కొనకంచి శ్రీను,సత్యనారాయణ, పిబి.రవి, పంచాయతీ కార్యదర్శిషేక్ జాఫర్, ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.



## ఊరూరా బతుకమ్మ చీరల పంపిణీ

**మాడ్గులపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా సందర్భంగా మహిళలకు అందించిన బతుకమ్మ చీరలను శనివారం మాడ్గులపల్లి మండలంలోని ఇస్కబావిగూడెం, పోరెడ్డిగూడెం, బొమ్మకల్లు, గంధ్రవానిగూడెం గ్రామపంచాయితీలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ చేతుల మీదుగా మహిళలకు బతుమ్మ చీరలను అందజేశారు.



ఇస్కబావిగూడెంలో నిర్వహించిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యుడు మహ్మద్ మోసిన్ ఆలీ, బిఆర్ఎస్ పారీ ్ట మండలాధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, వేములపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ జెర్రిపోతుల రాములుగౌడ్ పాల్గొని బతుకమ్మ చీరలు పంపిణీ చేశ్వారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ సాంస్కృతి సంప్రదాయన్ని గౌరవిస్తూ తెలంగాణ ఆడపడుచులకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలందరికి బతుకమ్మ కానుకగా ప్రతి ఏట ప్రతిష్టాత్మకంగా చీరలను పంపిణీ చేస్తున్నారన్నారు. 18 సంవత్స రాలు నిండిన ఆడబిడ ్డలందరికి బతుకమ్మ చీరలు అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ బతుకమ్మ పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ సాంస్కృతిక సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు నిమ్మల గోవిందమ్మ, పోరెడ్డి కోటిరెడ్డి, మారుతి వెంకట్‌రెడ్డి, చింతకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి, పాములపాడు, కుక్కడం ఎంపిటిసిలు యాతం కళింగరెడ్డి, బట్టు రాధమాదవ్‌రెడ్డిలతో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలలో అక్షరాభ్యాసం, సీమంతం

**మాడ్గులపల్లి, అక్టోబర్ 7 ప్రభాతవార్త:**



బొమ్మకల్లు, దేవతలబావిగూడెం, కోయలపాడు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార ్యక్రమంలో భాగంగా శనివారం చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణీ స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు వడ్డే సరిత, చింతమళ్ల వెంకటమ్మ, ఎన్.పార్వతమ్మలు మాటా ్లడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు, బాలింతలకు గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సది ్వనియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి జగదీశ్వర్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్న యుగంధర్

**పెన్‌పహాడ్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**

శుక్రవారం రాత్రి 11:30 గంటలకు రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికి మండలంలోని దోసపహాడ్ అవాస గ్రామం జంగాల పడిగా గ్రామంలో నిరుపేదలైన బేడ బుడగ జంగాలకు, గ్రామంలో ఉన్న ఎస్సీలకు బీసీలకు అందరికి 100 గృహలక్ష్మీ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన, ముస్లిం మైనారిటీలకు గ్రామ ప్రజలకు ఉపయోగపడే మైనారిటీ కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన చేయడం జరిగింది. తమ గ్రామానికి అడగగానే 100 ఇండ్ల నిర్మాణానికి సహకరించిన మంత్రిని ఆనందంతో మండల పార్టీ అద్యక్షులు దొంగరి యుగందర్, గ్రామ ప్రజలు సూర్యాపేట జిల్లా ఆపద్బాంధవుడు, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని భుజాల మీద



ఎత్తుకొని పూల వర్షంలో భారీ ఊరేగింపుగా స్వాగతం పలికారు. గ్రామ ప్రజలందరూ కలిసి జగదీష్‌రెడ్డిని సన్మానించారు.

# రాఫిడ్ యాక్షన్‌ఫోర్స్ కవాతు

**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 7 ప్రభాతవార్త**

ప్రజలకు భరోసా కల్పించడానికి మిర్యాలగూడలో రాపిడ్‌యాక్షన్‌ఫోర్స్ అధ్వర్యంలో ప్లాగ్ మార్చ్‌ను నిర్వహించినట్లు మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి తెలిపారు. శనివారం అర్‌ఎఫ్ అధ్వర్యంలో పట్టణంలోని పలు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు ప్లాగ్‌మార్చ్ నిర్వహించారు.



ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ అర్‌ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ టిపి భగేల్ మాట్లాడుతూ అక్కడక్కడ జరుగుతున్న మత ఘర్షణలు, సంఘ విద్రోహ చర్యలను తిప్పి కొట్టడానికి ప్రజలకు పోలీసులపై నమ్మకం కలిగించడానికి ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పట్టణ భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడానికి సికింద్రాబాద్‌లోని అర్‌ఎఫ్ 99 బెటాలియన్‌ఫోర్స్ మిర్యాలగూడకు వచ్చిందన్నారు. స్థానిక పోలీస్ బలగాలతో పాటు శాంతి భద్రతల, సమస్య తలెత్తినప్పుడు ఈ ఫోర్స్ పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎన్నికలు, మతపరమైన భారీ ఉత్సవాలు నిర్వహించే సమయంలో ఎలాంటి హింసాత్మక ఘటనలు చోటు చేసుకోకుండా అర్‌ఎఫ్ బలగాలు కట్టడి చేయడంలో కృషి చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, రూరల్ సిఐ ముత్తినేని సత్యనారాయణ, ఎస్‌ఐలు శ్రీనునాయక్, బండి మోహన్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# చీదేళ్ల డబల్‌బెడ్ రూమ్ ఇండ్లకు లబ్దిదారుల ఎంపిక

**పెన్‌పహాడ్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**



మండల పరిదిలోని చీదేళ్ల గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన 125 డబల్‌బెడ్ రూమ్ ఇండ్లకు గ్రామం నుండి దరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్దిదారులకు స్తానిక రైతు వేదికలో లాటరీ పద్దతిలో పారదర్శకంగా ఎంపిక నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎంపీపీ నెమ్మాది బిక్షం, జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇల్లు లేని పేదవారికందరికి ఇండ్లు అందించడం కోసం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మందడి మహేందర్‌రెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకట్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అద్యక్షులు దొంగరి యుగందర్, పాక్స్ చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, ఉపసర్పంచ్ బిజీగా గోపి, గ్రామశాఖ అద్యక్షులు కీర్తి వెంకట్‌రావు, అధికారులు నాయకులు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార పథకం పర్యవేక్షించి..నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలి

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ నియోజకవర్గస్థాయిలో పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక కాబడిన పట్టణంలోని షాబునగర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్(రెవిన్యూ) శ్రీనివాస్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్థాకలితో పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థులకు అనేక పోషకాలతో కూడిన అల్పాహారాన్ని అందించేందుకు విద్య, రెవిన్యూ, పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ప్రతి రోజు పర్యవేక్షించి నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలని అదేశించారు. విద్యార్థులతో మాట్లాడి అల్పాహారం రుచిచూసి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ వారు రోజు వారి మెను ప్రకారం ముడి పదార్థాలను సమకూర్చుకొని నాణ్యతతో రుచికరంగా తయారు చేసి పిల్లలకు ఇవ్వాలని కోరారు. వారి వెంట అర్డీఓ చెన్నయ్య, జిల్లా సివిల్‌సప్లయ్ అధికారి



నాగేశ్వర్‌రావు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్‌రావు, మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంఇఓ బాలాజీనాయక్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, ప్రధానకార్యదర్శి బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), ప్రధానోపాధ్యాయులు సారయ్య, హరి తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్ కులాల సంక్షేమశాఖ అధ్వర్యంలో

**మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 7 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లాశాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి సంగం శరణం, గచ్చామి డాక్టర్ బిఅర్ అంబేద్కర్ జీవిత చరిత్ర నాటిక ప్రదర్శన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ప్రదర్శించారు. ఎఎస్‌డబ్ల్యూఓ వి.వెంకటకృష్ణ సారథ్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్లు అమర్‌నాథ్, జానిమియా, సత్యనారాయణ, శ్రీనివాస్‌రావు, సావిత్రి, సీత, పార్వతి, రాధ, సుమలత, బహుజన సంఘాల నాయకులు మాద్గుల శ్రీనివాస్, తాళ్లపల్లి రవి, పరుశురాములు, పరంగి రాము తదితరులు పాల్గొన్నారు.



# వార్డు సమగ్రాభివృద్దికి కృషిచేస్తా

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

మిర్యాలగూడ పట్టణం 6వ వార్డులోని ఇందిరమ్మకాలనీ లేఅవుట్-4లోని మైసమ్మగుడి-ఎల్లమ్మతల్లి వెనుకబజార్‌లో సిడిపి నిధులు రూ.5లక్షలతో సిసి రోడ్డు పనులను శనివారం కౌన్సిలర్ సాధినేని స్రవంతిశ్రీనివాస్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అవాసగ్రేటెడ్ కమ్యూనిటిలోని అన్ని వీధుల్లో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో సిసి రోడ్లు, డ్రైనేజీలతోపాటు మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు.



అన్ని వర్గాలకు చెందిన ప్రజల నివాసం ఉండే ఈ కాలనీ అభివృద్ధి కొరకు ప్రజల సహకారంతో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని, అందుకు అందరూ సహకరించాలన్నారు. తమ వార్డును మరో జూబ్లీహిల్స్ కాలనీగా సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిఅర్‌ఎస్ నాయకులు శ్రీనన్న సైన్యం తదితరులు పాల్గొన్నారు.




# సబ్ మార్కెట్ కోసం స్థల పరిశీలన

**మోతె, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామంలో సబ్ మార్కెట్ కోసం శనివారం స్థల పరిశీలన చేసినట్లు తాసిల్దార్ ప్రకాష్‌రావు తెలిపారు. మండలంలోని సబ్ మార్కెట్ ఏర్పాటు చేసేందుకు ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు మామిళ్లగూడెంలోని రైతు వేదిక సమీపంలో స్థలాన్ని అధికారులు, ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. ప్రభుత్వ భూమి ఎన్ని ఎకరాల స్థలం ఉందో సర్వేయర్‌తో సర్వే చేయించి ఉన్నతాధికారులకు నివేదిక పంపుతామని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు, సర్పంచ్ శంకర్, యూత్ అద్యక్షులు జానీ పాషా, నాయకులు రామకోటయ్య, కండక్టర్ వెంకన్న, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

**పెన్‌పహాడ్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**



ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులకు మధ్యాహ్న బోజనం వండి వడ్డిస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వానికి చిత్త శుద్ధి లేదని సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గత పది రోజుల నుండి సమ్మె చేసిన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీడీఓ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి ఇంచార్జి ఎంపీడీసీ బాణాల శ్రీనివాస్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించి మాట్లాడారు. కార్మికులకు స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో రూ.3 వేలు ఇస్తానని హామీ ఇచ్చిన హామీని అమలు చేయడంలో ముఖ్యమంత్రి విఫమలయ్యారని ఆరోపించారు. ఆరు నెలలుగా బిల్లులు ఇవ్వకుండా వారిని అప్పుల పాలుచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల అద్యక్షురాలు షేక్ అమ్మాని, శ్రావణి, సరస్వతి, దనలక్ష్మీ, సాయమ్మ, రంగమ్మ, మహబూబా, రంగమ్మ, సీతమ్మ, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్తల రిలే నిరాహార దీక్ష

**పెన్‌పహాడ్, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**

ఆశా కార్యకర్తలు వారి సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవదిక సమ్మె శనివారం 13వ రోజుకు చేరుకోగా నిరాహార దీక్ష నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అద్యక్షురాలు గోవర్దనమ్మ మాట్లాడుతూ కార్యకర్తలకు పిక్స్డ్ వేతనం అందించాలని గుర్తింపు కార్డులు అందించాలని అర్హులైన వారికి నేరుగా పదోన్నతలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి కవిత, ఆశా కార్యకర్తలు గుగ్గిళ్ల శారద, గుగులోత్ ఇందిరా, కనకమ్మ, సుజాత, నాగలక్ష్మీ, తబిత, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**భువనగిరి ప్రభాతవార్త:**

ఇండ్లు లేని నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పట్టాలను అర్హులైన లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇల్లు లేని వారందరికీ ఇండ్లు కట్టించడమే లక్ష్యంగా పెట్టుకొని కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లక్షలాదిగా నిర్మాణం చేసి పేద ప్రజలందరిని సొంత ఇంటి వారిని చేశారని అన్నారు. ఎన్నో ఏళ్లుగా కలగంటున్న సొంత ఇల్లు కలను కేసీఆర్ నిజం చేశారని అన్నారు. ఇళ్లను కట్టించడం కాకుండా వాటిలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసి ఎటువంటి అసౌకర్యాలకు గురికాకుండా చూస్తామని తన బాధ్యతని ఎమ్మెల్యే అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తూ బంగారు తెలంగాణాగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్షాలు చేసే ఆరోపణలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని, అర్హులైన వరందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ఇస్తున్నాము దశలవారీగా ఇస్తామని పేర్కొన్నారు. ఎవరు కూడా ఇల్లు రాలేదని బాధపడకుండా ఉండాలని, అందరికీ న్యాయం



చేస్తామని, ఇల్లు ఇస్తామని, ఇలు లేని వారందరినీ వారి సొంతింటి కళలను నిజం చేసే ప్రభుత్వం తమ ప్రభుత్వామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు అధ్యక్షత వహించగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, పిఎసిఎస్ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్ల నాయకుల అరెస్టుల మధ్య డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ

**భువనగిరి ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను పంపిణీ చేయడంలో వేగాన్ని పెంచింది. రెండు మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని ముందస్తు సమాచారంతో ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రభుత్వ సంక్షేమ పథకాలైన గృహలక్ష్మి, బీసీ బంధు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ తదితర పథకాలను లబ్ధిదారులకు పంపిణీకి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా భువనగిరి మున్సిపాలిటీ కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ రెండోసారి పంపిణీ కార్యక్రమం, బతుకమ్మ చీరలు తదితర పథకాల లబ్ధిదారులను గుర్తించి పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఏకే ఫంక్షన్‌లో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రేఎడ్డి చేతులమీదుగా ప్రారంభించారు. అయితే మున్సిపాలిటీలో 35 వార్డుల్లో ప్రత్యక్ష కౌన్సిలర్లకు ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ పథకాల పంపిణీ సమాచారాన్ని ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన కాంగ్రెస్ పార్టీ బీజేపీకి చెందిన కౌన్సిలర్లు, నాయకులు పంపిణీ కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి భారీ బందోబస్తు మధ్యన చేపట్టడంతో 35 వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి, టిపిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నిరసన తెలపడంతో కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించిన నాయకులను, కార్యకర్తలను ముందస్తు జాగ్రత్తలో భాగంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కౌన్సిలర్ శ్రీవాణి పోలీస్ వాహనాలకు



ముందు నేలపై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో లబ్ధి పొందాడినికి పథకాల పంపినీ నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కనీసం వార్డు ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వకుండా ప్రభుత్వ పథకాలను పంపిణీ చేయడం ఏమిటని ప్రశ్నించారు. మున్సిపాలిటీలోని డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం లోప భూయిష్టంగా ఉన్నవాటిలో లబ్ధిదారులకు గతంలో పంపిణీ చేసి ఎన్నికల ముందు తిరిగి అవే బెడ్ రూమ్‌లను పంపిణీ చేసి ప్రచారాన్ని చేసుకుంటున్నారని ఆరోపించారు. ప్రతి ఒక్క పేదవానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మలతో నిరసన తెలిపిన మధ్యాహ్న భోజన కార్మికులు

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**

భూధాన్‌పోచంపల్లిలో మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బోడ భాగ్య, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యురాలు మంచాల మధు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో చదివే విద్యార్థులకు అల్పాహారం పేరుతో గొప్పలు చెప్పుకుంటూ పాఠశాలలోని విద్యార్థులకు అల్పాహారం పేరుతో ఇప్పటికే దసరా నుండి ప్రారంభిస్తామని, అనేక ప్రకటనలు చేస్తూ గొప్పలు చెప్పుకుంటుంది కానీ, ఆ విద్యార్థులకు వంట చేసే మధ్యాహ్న భోజన కార్మికుల గురించి ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, విద్యార్థులకు అప్పులు తెచ్చిపెట్టి వంట చేసేది మధ్యాహ్న భోజన కార్మికులేనని, వారిని గాలికి వదిలేసి వారి సమస్యలు పట్టించుకోకుండా మొత్తం పెండింగ్ బిల్లులు చెల్లించకుండా కాలమెల్ల తీస్తూ ప్రభుత్వమే డబ్బులు తెచ్చి విద్యార్థులకు వంట చేపిస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకోవడం సరికాదని మండిపడ్డారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన కార్మికులకు



పెండింగ్‌లో ఉన్న లక్షల రూపాయల బిల్లులను చెల్లించాలని, గతంలో ఇచ్చిన హామీల ప్రకారం కార్మికులకు రూ.2వేల పెరిగిన వేతనం కూడా పాటు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, ఈఎస్ఐతో పాటు పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, బెనిఫిట్స్ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు అంజమ్మ, వెంకటమ్మ, సరోజ, కమలమ్మ, లలిత అనసూయ లక్ష్మి, రమాదేవి, కనకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రీషుని సేవలో ట్రిబ్యునల్ ఎండోమెంట్స్ చైర్మన్ అండ్ జడ్జీ శ్రీనివాస్‌రెడ్డి

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీలక్ష్మినరసింహాస్వామి వారిని ట్రిబ్యునల్ ఎండోమెంట్స్ చైర్మన్ అండ్ జడ్జీ శ్రీనివాస్‌రెడ్డి కుట ుంబస మేతంగా శనివారం దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు సాదం ంగా ఆహ్వానం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు.

# అగ్నిప్రమాదంలో దివ్యాంగుడి ఇల్లు దగ్ధం

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమైన సంఘటన తుర్కపల్లి మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. బాధితుడు, దివ్యాంగుడైన బత్తుల సురేందర్



తెలిపిన వివరాల ప్రకారం ప్రమాద వశాత్తు ఇంట్లో మంటలు చెలరేగి వస్తువులన్ని కాలిపోయినట్లు, వంట సామాన్లు, ఇతర వస్తువులు, ఇతని వాహనం పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు. ప్రభుత్వం ఆదుకోవాలని, దాతలు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు




# గొర్రెల పంపిణీలో నగదు బదిలీ చేపట్టాలి

**గుండాల, ప్రభాతవార్త :**

గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న రాష్ట్ర పశుసంవర్ధకశాఖ కార్యాలయాన్ని ముట్టడికి వేలాది మంది గొల్ల కురుమలు తరలి రావాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. శనివారం గుండాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ జూన్ 9వ తేదీన రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించినట్లు



హడావిడి చేసి అందరికి గొర్రెలిస్తామని నమ్మించి యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంఆ 18,207 మందికి ఇవ్వాల్సి ఉండగా, ఐదు నెలల్లో కేవలం 5,183 మందికి మాత్రమే పంపిణీ చేశారన్నారు. జిల్లాలో సుమారు 500ల మంది గొల్ల కురుమలు ప్రభుత్వ ఖాతాలో జమ చేసి ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఇప్పటికే జీఎంపీఎస్ ఆధ్వర్యంలో దశల వారీగా అనేకసార్లు ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వం ఎలాంటి స్పందన లేకపోవడం వల్ల తప్పని స్థితిలో అక్టోబర్ 09న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడి చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి గొల్లకురుమలు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి రూ.25వేల విరాళం

**వలిగొండ, ప్రభాతవార్త :**



మండలంలోని నాతాళ్లగూడెం గ్రామంలో నిర్మించతలపెట్టిన శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి దేవాలయ నిర్మాణానికి మత్స్యగిరిగుట్టమాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్‌రెడ్డి శనివారం రూ.25వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మొడె నర్సింహా, మాజీ ఎంపీటీసీ ఉద్దగిరి భాస్కర్, ఉద్దగిరి శంకర్, సైదులు, మస్కు నర్సింహా, ఉద్దగిరి సంజీవ, పొట్టోల ఎట్టయ్య, రామనర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# దత్తాయిపల్లిలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.1,50,000ల సీసీ రోడ్డు పనులకు జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్‌లు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నకూచి రామ్మోహన్‌శర్మ, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ఇబ్రహీంపూర్ సర్పంచ్ నాగారం మహేందర్, గ్రామశాఖ అధ్యక్షుడు మాధవరం కృష్ణయాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుండా ప్రభాకర్, నాయకులు మాదాపురం రాజయ్య, గుండ సత్తయ్య, గొప్ప రాంరెడ్డి, పాల బాలుశెట్టి, దేవరుప్పల మల్లేష్, వనమాల గణేష్, జిట్ట సురేందర్, జ్ఞానబోయిన మల్లేష్, పాల సత్తయ్య, బిబికేలు ఉమా, సరిత, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అర్హులైన వారందరికీ దళితబంధు ఇవ్వాలని రాస్తారోకో

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం మండలంలోని దిర్శించర్ల, చిల్లేపల్లి గ్రామాలలో రాస్తారోకో చే శారు. దిర్శించర్లలో అఖిలపక్షం ఆధ్వర ్యంలో, చిల్లేపల్లి గ్రామంలో స్థానికులతో కలిసి బిఎస్పీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దిర్శించర్లలో రైతుసంఘం మండల కార్యదర్శి పాతూరి శ్రీనివాసరావు, అఖిలపక్ష నాయకులు దోరేపల్లి వెంకటేశ్వర్లు, కుర్రి శ్రీను, నన్నెపంగు శ్రీను, కాసాని వెంకన్న, మాతంగి పుల్లయ్య, పాతకోటి జయమ్మ, పందిరి లలిత, నన్నెపంగ సైదులు, మాతంగి ముత్తయ్య, చిల్లేపల్లిలో బిఎస్పీ సూర్యపేట జిల్లా ఇంఛార్జ్ రాపోలు నవీన్‌కుమార్, బహుజన్ సమాజ్ పార్టీ నేరేడుచర్ల మండల అధ్యక్షులు తక్కెళ్ల నాగార్జున, రవి, నాగరాజు, పి.మైసయ్య, పి.గంగరాజు, యం.సైదులు, పి.రాములు, యం.మహేష్, గోపి,



యం.నాగరాజు, రవి, రమణయ్య, నాగార్జున, లింగయ్య, గిరి, లక్ష్మి, తరమ్మ, కోటమ్మ, భద్రమ్మ, ఉపేంద్ర, నర ్మమ్మ, సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

---

## నేరేడుచర్ల పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షునిగా సత్యనారాయణరెడ్డి

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త*

నేరేడుచర్ల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షునిగా కొణతం సత్యనారాయణరెడ్డి నియమితులు కాగా శనివారం హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి నియామకపత్రాన్ని అందజేశారు. ఇప్పటి వరకు పట్టణ అధ్యక్షురాలిగా చల్లా శ్రీలతారెడ్డి కొనసాగగా ఆమె రాజీనామా చేయడంతో నేడు సత్యనారాయణరెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ తనను నియమించిన ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి, సహకరించిన నేరేడుచర్ల పట్టణ, మండల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞ తలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని ఇంటింటికి తీసుకు వెళ్లి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. అర్హులైన



ప్రతి ఒక క్కరికి ప్రభుత ్వ పథకాన్ని అదేవిధంగా పాటు పడతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి పెద సైదులు, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ ్య తదితరులు పాల్గొన్నారు.

---

## ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసి రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించాలి

*నాగారం 07 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీలను ఉపయోగించుకోని ఆయిల్ ఫామ్ పంటలను సాగు చేసి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాగారం వ్యవసాయ విస్తరణ అధికారి నవిలె సాయిరాజ్ అన్నారు. శనివారం పసునూర్ గ్రామంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడుతూ నీటి వసతి కలిగిన రైతులు ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకొని ఆయిల్ పంటలను సాగు చేయాలని తద్వారా ఆర్థికంగా స్థిరపడాలని కోరారు. ఆయిల్ ఫామ్ పంటలకు ప్రభుత్వం డ్రిప్ మొక్కలను రాయితీ ద్వారా అందిస్తుందని అన్నారు. యాజమాన్య పద్ధతి కింద ఎకరానికి 4200 రూపాయల చొప్పున నాలుగు సంవత్సరాలు ఆర్థికసాయం అందజేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని రైతులు ఆయిల్ పంట సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పతాంజలి



ఆయిల్ ఫామ్ కంపెనీ ప్రతినిధి రంగు ముత్యంరాజు, రైతు సమన్వయ సమితి జిల్లా మెంబర్ పొదిల రమేష్, రైతు సమన్వయ సమితి మెంబర్ కుంభం లింగయ్య, పొదిల వెంకన్న, మహేష్, రాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కాంతితో క్రాంతి

*నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 7 ప్రభాతవార్త*

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడిపై అక్రమ కేసులను వెంటనే ఎత్తివేసి బేషరుతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కాంతితో క్రాంతి కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం నేరేడుచర్లలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకుడు పాల్వాయి రమేష్ దుకాణం నుండి కొవ్వొత్తులతో భారీ ప్రదర్శనగా స్థానిక ప్రధాన కూడలి వద్దకు చేరుకొని చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు పాల్వాయి రమేష్, మండల అధ్యక్షుడు ఇంజమూరు వెంకటయ్య, టిడిపి నాయకుడు ఎడవెల్లి వెంకటరెడ్డి, నిమ్మగడ్డ సుబ్బారావు, పచ్చ వెంగళరావు, ఏనుగంటి పుల్లయ్య, సుంకర క్రాంతి కుమార్, కుంకు మోహన్‌రావు, అల్లు



నాగభూషణం, ముక్కపాటి శ్రీను, బాబూరావు, చెరుకూరు కిషోర్, కోయి సుబ్బారావు, చిట్టిబాబు, రావులపల్లి రోశయ్య, చెరుకూరి రవి, వెంకటేశ్వరరావు, దుర్గారావు, పాల్వాయి అనిత, తిరుపతమ్మ, కుంకు ఆదిలక్ష్మి, సుంకర ప్రదీప్తి, నిమ్మగడ్డ అన్నపూర్ణ, అల్లు లక్ష్మి, వేమూరి నాగవేణి, కుంకు సులోచన, పచ ్య పద్మ తదితరులు పాల్గొన్నారు.

---

## మొల్లగూడెంలో మహేంద్ర యువసేన కమిటీ ఎన్నిక

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం మల్లగూడెంలో శనివారం మహేంద్రా యువసేన గ్రామ కమిటీ మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్లకుల్లూరు రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో కమిటీ ఏకగ్రీవం ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా అధ్యక్షులు నీలా జాంగిర్‌గా, ఉపాధ్యక్షులు గొడుగు రాజు, సెక్రటరీ జనరల్ కదుర్ల ఉపేందర్, జనరల్ సెక్రటరీగా కళ్యాణపు రాజు, సాయి, కార్యదర్శిగా గొడుగు కమలాకర్, కోశాధికారి మోర భానుచందర్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులు రెడ్డబోయిన అవినై, నీల కుమార్, గొడుగు ఉపేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొడుగు రాజు, యువజన విభాగం నియోజకవర్గ సెక్రెట రీ జనరల్ రెడ్డబోయిన రాజు, బోయి నాగరాజు, మాలోత్ శ్రీకాంత్, మహేంద్ర యువసేన పట్టణ అధన్యక్షులు సిరిపంక మహేష్, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



---




## వెంకటరామాపురంలో బతుకమ్మ చీరెల పంపిణీ

*మేళ్ళచెరువు అక్టోబర్ 7 ప్రభాతవార్త*



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో శనివారం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. బతుకమ్మ చీరెలు చాలా బాగున్నాయని, మహిళలంతా హర్షం వ ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బేత కల్పన వీరనాగిరెడ్డి, ఉప సర్పంచ్ షేక్ కరీంసాహెబ్, కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, వార్డు సభ్యులు జాన్ సుభానీ, పున్నమ్మ, సైదాబి, వెంకటరెడ్డి, రాములమ్మ, లక్ష్మి, సంధ్యతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా విష్ణు సహస్రనామ పారాయణములు

*మేళ్ళచెరువు అక్టోబర్ 7 ప్రభాతవార్త*

స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సందర్భంగా శ్రీవిష్ణుసహస్ర నామపారాయణములు, పంచామృత అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, భజనలు, పల్లకీ సేవలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## దళితబందు అనర్హులకు ఇచ్చారంటూ రాస్తారోకో

*మేళ్ళచెరువు అక్టోబర్ 7 ప్రభాతవార్త*



మండలకేం ద్రమైన మేళ్ళచెరువులో శనివారం బహుజన సమాజ్‌పార్టీ మంద రవి సారధ్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు నిర్వహించారు. దళితబందు పథకంలో అనర్హులను ఎంపిక చేశారని ఆవేదన వ్యక్తం చేస్తూ నిరసనల కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికసంఖ్యలో దళితులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

*నాగారం 07 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన దళిత బంధు, బిసి బంధు మరియు గృహలక్ష్మి పథకాల పంపిణీలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ డిమాండ్ చేశారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అ న ర్హులైన బిఆర్ఎస్ నాయకులకు స ంక్షేమ పథకాలు మంజూరు చేశారని ఆమె ఆరోపించారు. దళిత బంధులో 30 శాతం పర్స ంటేజ్ మాట్లాడుకుని తమకు అనుకూలమైన వారి పేర్లను ఎంపిక చేశారని అన్నారు. దళిత బంధు పథకంలో దాదాపు 100 కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని అన్నారు. తిరుమలగిరి దళిత బంధు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి స్థానిక ఎమ్మెల్యే మరియు ఆయన అనుచరులు చేతివాటం ప్రదర్శించారని అన్నారు.



# గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లును వెంటనే చెల్లించాలి

దేవరకొండ (రూరల్) 07 ప్రభాతవార్త

దేవరకొండ మండలంలోని సర్పంచ్‌లు గ్రామపంచాయతీ ఎస్ఎఫ్‌సి నిధులు, జనరల్ ఫండ్, చెరువుల ఫండ్ దశాబ్ది ఉత్సవాల నిధులు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో దేవరకొండ మండలంలోని సర్పంచ్‌లు నానా ఇబ్బందులు పడుతున్నారు. శనివారం నాడు దేవరకొండ మండలంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపిపి జానీ యాదవ్ ఎంపిడిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులను వెంటనే విడుదల చేయాలని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల నిధులను 30 శాతం మాత్రమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా జనరల్ ఫండ్ నిధులు ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయని నాలుగు నెలల సర్పంచ్‌ల గౌరవ వేతనం కూడా పెండింగ్‌లో ఉందని వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం ముఖ్య



సలహాదారుడు కదారి అయ్యన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి సూర్య నాయక్, సర్పంచ్‌లు సుశీల లక్ష్మణ్ నాయక్, శివయ్య నాయక్, నోముల మల్లేష్, దీప్లా నాయక్, అంజయ్య, నాగరాజు, ముత్యాలి, సీత్య నాయక్, దీప్లా నాయక్, సీత శీను, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఫామ్ ఆయిల్ పంట సాగుపై అవగాహన

తిరుమలగిరి 07 ప్రభాతవార్త

మండలంలోని వెలిశాల గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఫామ్ ఆయిల్ పంట సాగుపై అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీటి వసతి సంవత్సరం పొడుగుతా ఉన్న రైతులు ఫామ్ ఆయిల్ పంట వేసుకుంటే రాబోయే రోజులలో మంచి పంట దిగుబడి పొందే అవకాశం ఉందని చెప్పారు. ఫామ్ ఆయిల్ పంట వేసుకోవడానికి రైతులకు ప్రభుత్వం మొక్కలకు సబ్సిడీ అందిస్తుందని ఒక మొక్క పూర్తి ధర రూ.200కు గాను 20 రూపాయల చొప్పున 57 మొక్కలకు 1140 రూపాయలు రైతులు చెల్లించాలని, పంటకు డ్రిప్ వేసుకోవడానికి ఎస్సీ, ఎస్టీ రైతులకు వందశాతం సబ్సిడీ, బిసి, ఓసి రైతులు ఐదెకరాల లోపు ఉంటే 90 శాతం సబ్సిడీ, 5 ఎకరాలకు పైన ఉంటే 80 శాతం సబ్సిడీ ప్రభుత్వం ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ఒకసారి పంట వేసాక 30 సంవత్సరాలు పాటు పంట దిగుబడి తీసుకోవచ్చని చెప్పారు. దిగుబడి రావడానికి నాలుగు సంవత్సరాల సమయం పడుతుందని ఈ సమయంలో అంతర పంట వేసుకోవడానికి కూడా ప్రభుత్వం రాయితీ ఇస్తుందని



తెలిపారు. ఒక ఎకరంలో 50 నుండి 57 మొక్కల వరకు వేసుకోవచ్చని ఒక ఎకరానికి 12 నుంచి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుందని తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ శాఖకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల వీరయ్య, గ్రామ రైతుబంధు సమితి కో ఆర్డినేటర్ సోమిరెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీను, ఫామ్ ఆయిల్ ఫీల్డ్ స్టాఫ్ రమేష్, రైతులు యాదగిరి, విజయగోపాల్‌రెడ్డి, యాకన్న, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల సమీపంలో వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వద్దు

తుంగతుర్తి 07 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఇటీవల కొత్తగా మంజూరైన వైన్ షాపును పాఠశాల సమీపంలో ఏర్పాటుకు అనుమతి ఇవ్వద్దని శ్రీ విద్యాభారతి ఉన్నత పాఠశాల యజమాన్యం శనివారం ఎక్సైజ్ అధికారులకు వినతిపత్రం సమర్పించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ పాఠశాల అంటేనే పవిత్రమైన దేవాలయం అలాంటి పాఠశాలకు ఆనుకోని కొత్తగా మంజూరైన వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతికి స్థానిక ఎక్సైజ్ అధికారులు అనుమతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఒకవేళ వైన్ షాప్ ఏర్పాటుకు అనుమతి ఇస్తే ఆ ప్రాంతం మందుబాబుల మయంగా మారి విద్యార్థులకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని అన్నారు. ఇప్పటికైనా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి కొత్తగా ఏర్పాటయ్యే వైన్ షాప్‌కు అనుమతి



ఇవ్వద్దని కోరారు. ఈ విషయాన్ని జిల్లా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కృషితోనే గ్రామాల అభివృద్ధి

అడ్డగూడూరు 07 ప్రభాతవార్త



తుంగతుర్తి అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ కృషితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ అన్నారు. మండలంలోని డి.రేపాక గ్రామంలో శనివారం రూ.8.5 లక్షలతో చేపట్టిన తోటబావి పూడ్చివేత, పోతిరెడ్డికుంట నుండి తెల్లగుండు బాట మరమ్మత్తులు కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిది ఏళ్లుగా గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నాము. గ్రామం మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న శాసన సభ ఎన్నికల్లో ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కన్న వీరస్వామి, మాజీ సర్పంచ్‌లు చలపతిరెడ్డి, ఎల్లమ్మ భిక్షమయ్య, వార్డు సభ్యులు వనమ్మ, సత్యనారాయణ, సోమలక్ష్మి, గ్రామస్తులు అంజయ్య, నర్సయ్య, నరేందర్, సైదులు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

జాజిరెడ్డిగూడెం 07 ప్రభాతవార్త

ఆడబిడ్డల సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని జాజిరెడ్డిగూడెం, ఉయ్యాలవాడ, అడివెంల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దసరా కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీసర్ రామారావు, ఎంపిఓ సందీప్‌కుమార్, సర్పంచ్‌లు ఉషారాణి నాగరాజు, పద్మ వెంకటయ్య, బుచ్చయ్య, గ్రామశాఖ అధ్యక్షులు హరిప్రసాద్, మత్స్య కార్మిక చైర్మెన్ పిట్టల జానీ, బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు వెంకన్న, రవి, ఆయా గ్రామాల వార్డు సభ్యులు, పంచాయతీ సెక్రటరీలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## పాఠశాల విద్యుత్ బకాయి బిల్లుకు 50 వేల ఆర్థికసాయం అందజేసిన ఎమ్మెల్యే

తిరుమలగిరి 07 ప్రభాతవార్త



మున్సిపాలిటీ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బకాయి పడిన విద్యుత్ బిల్లు చెల్లించడానికి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ రూ.50 వేల ఆర్థికసాయాన్ని శనివారం అందజేశారు. అందించిన ఆర్థికసాయాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి పాఠశాల ప్రదానోపాధ్యాయులు దామెర శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు విద్యుత్ బిల్లు బకాయి రూ.1,98,479 ఉందని ప్రదానోపాధ్యాయులు శ్రీనివాస్ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే 50 వేలు ఆర్థికసాయంగా అందించారని తెలిపారు. గతంలో కూడా కరెంట్ బిల్లు సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా 30 వేలు పాఠశాల యజమాన్యానికి అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకేపల్లి నరోత్తంరెడ్డి, మూల వెంకట్‌రెడ్డి, పయ్యావుల వెంకన్న, షకీల్ పాషా, యాకుబ్ పాషా, ఎంఈఓ శాంతయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

తిరుమలగిరి 07 ప్రభాతవార్త

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో మహిళలకు కౌన్సిలర్ శాగంటి అనసూయ రాములు శనివారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల బాబుగౌడ్, బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మెరుగు వెంకన్న, ఆర్‌పిలు సుకన్య, రేణుక తదితరులు పాల్గొన్నారు. గుండెపురిలో : మండలంలోని గుండెపురి గ్రామంలో మహిళలకు బతుకమ్మ చీరలను ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జమిలాల్, సర్పంచ్ రేణుక వెంకన్న, ఉప సర్పంచ్ జానీ, పిఏసిఎస్ వైస్ చైర్మెన్ నరసింహారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ కొమ్ము భిక్షం, మహేష్, ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి మంగ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల నిర్వహణ కోసం రూ.50 వేలు అందజేత

తుంగతుర్తి 07 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈ నెల 13వ తేది నుండి 16వ తేది వరకు నిర్వహించే గురుకుల పాఠశాలల జోనల్ స్పోర్ట్స్ మీట్ క్రీడోత్సవాలకు స్థానిక శాసన సభ్యులు డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ తన వంతుగా రూ.50 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ మేరకు శనివారం ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు పాఠశాలకు చేరుకోని అట్టి ఆర్థికసాయంను ప్రిన్సిపల్ శ్యామలతకు అందజేశారు. 50 వేల ఆర్థికసాయం పంపించిన ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌కు పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల సమావేశం వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మర్రిగూడ,7అక్టోబర్,(ప్రభాతవార్త):

మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఉద్యమకారుల సమావేశం ఈనెల 11వ తేదీన మర్రిగూడ శాలివాహన జూనియర్ కళాశాలలో నిర్వహించడుతుందని పొలిటికల్ ఫ్రంట్ నియోజకవర్గ అధ్యక్షులు నారపాక అంజి అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మర్రిగూడ చౌరస్తాలో శనివారం ఉద్యమకారుల సమావేశం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి నియోజకవర్గ చైర్మన్ మాల్ల యాదయ్య, మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ఇంచార్జ్, జాతీయ నాయకులు జిల్లా వెంకటేష్ మాదిగలు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన నిర్వహించే ఉద్యమకారుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు స్మరించుకోవడం జరుగుతుందని, తెలంగాణ ఉద్యమకారులు, అన్ని రాజకీయ,విద్యార్థి సంఘాలు, ఉద్యమ సంఘాలు,మహిళా సంఘాలు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహనీయుల పొలిటికల్ ఫ్రంట్ ప్రధాన



కార్యదర్శి నెల్లికంటి రాఘవేందర్,అమరవీరుల ఆశయాల సాధన సమితి అధ్యక్షులు కొరె సాయిరాం,ఎమ్మార్పిఎస్ జిల్లా నాయకులు వడ్డె వెంకటేష్ మాదిగ, బిసి విద్యార్థి సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మండల యాదగిరి యాదవ్, నాగిళ్ల మారయ్య,అంబాల రవిగౌడ్, వెంకటాచారి, బిసి నాయకులు ,బైండ్ల హక్కుల పోరాట సమితి ఏర్పుల యాదయ్య, శ్రీకాంత్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు సాధించిన గ్రంథాలయ రీడర్స్‌కి ఘనంగా సన్మానం


మునగాల, అక్టోబర్ 7, (ప్రభాతవార్త):



మండల కేంద్రంలో గల శాఖ గ్రంథాలయం మునగాల నందు ఇటీవల విడుదల చేసిన పోలీస్ శాఖ పరీక్షా ఫలితాల్లో ఉద్యోగాలు సాధించిన రీడర్స్ కి గ్రామ పెద్దల సమక్షంలో శాఖ గ్రంథాలయం మునగాల వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నల్లపాటి నాగేశ్వరరావు, గ్రంథాలయ అధికారి దేవబత్తిని లలితాదేవి, మాట్లాడుతూ మునగాల గ్రంథాలయంలో ఉద్యోగ సాధనలో బాగంగా రోజుకు 18 గంటలు అహర్నిశలు కష్టపడి ఉద్యోగ సాధనలో విజయం పొందారని, ప్రభుత్వం అందించే పుస్తకాలతో పాటు దాతలు సహకారంతో పుస్తకాలు తీసుకొని వీరికి అందించామని వాటి ద్వారా ఉద్యోగాలు సాధించడానికి రీడర్స్ కు సులభతరమైందని తెలిపారు. ఉద్యోగాలు సాధించనవారిలో జే. మహేష్, కే. గోపి, ఎ. సతీష్, డి. సాయికృష్ణ, సివిల్ ఉద్యోగాలు జి. సతీష్, జి. వీరబాబు, ఎం. సాయిగోపి, ఏఆర్ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రీడర్స్ పోరం అధ్యక్షులు గండు అంజయ్యగౌడ్, సర్పంచ్ చింతకాయల ఉపేందర్, పీఏసీఎస్ చైర్మన్ కందిబండ సత్యం, టీఆర్ఎస్ మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

చిట్యాలరూరల్, అక్టోబర్ 7, (ప్రభాతవార్త



చిట్యాల మండలంలోని నేరడ గ్రామానికి చెందిన ఈపూరి రుక్కమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందింది. శనివారం డీసీసీ నాయకుడు దుబ్బాక వెంకటరెడ్డి ఆ గ్రామంలోని రుక్కమ్మ నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన గోగికార్ రామోజీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం మృతుడి నివాసానికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించి రూ.5వేలు నగదును అందజేశారు. ఆయన వెంట ఉపసర్పంచ్ వడ్డగాని నరసింహ,మిర్యాల నరేష్, మిర్యాల మహేందర్, ముషం శ్రీనివాస్, మర్ల సుఖేందర్ రెడ్డి, వడ్డేపల్లి రాములు, వడ్డగాని రమేష్,అశోక్ తదితరులు ఉన్నారు.

# బీసీ విద్యార్థి సంఘం ఐటీవింగ్ టెక్నికల్ రాష్ట్ర కన్వీనర్‌గా సూర్యతేజ

చిట్యాలరూరల్, అక్టోబర్ 7, (ప్రభాతవార్త



బీసీ విద్యార్థి సంఘం ఐటీ వింగ్ టెక్నికల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్‌గా చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన సూర్యతేజ నియమితులయ్యారు. ఈమేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హైదరాబాద్‌లోని బీసీ సంక్షేమ సంఘం కార్యా లయంలో ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణతో కలిసి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా సూర్యతేజ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐటీ వింగ్ టెక్నికల్ విద్యార్థుల సమస్యలను తెలుసుకుంటూ, పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తానని పేర్కొన్నారు.తనపై నమ్మకం తో బాధ్యతలు అందజేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చిట్యాల, అక్టోబర్07, (ప్రభాతవార్త):



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గ మేడి ప్రియదర్శిని డిమాండ్ చేశారు. శనివారం కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అవసరమైతే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్మికుల సమ్మె చేయడంతో జిల్లాలో మధ్యాహ్న భోజన నిర్వహణ అస్తవ్యస్తమైందని తెలిపారు. కనీస వేతనం రూ.26వేలుగా ఇవ్వాలని పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గద్దపాటి రమేష్, గ్యారా శేఖర్, మునుగోడు సత్తయ్య, జోగు శేఖర్, యోగి తదితరులు ఉన్నారు.

# ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె

పెద్దవూర, అక్టోబర్ 7 (ప్రభాతవార్త):



ఆశావర్కర్ల సమస్యలను పరిష్క రించాలని శనివారం నిరవధిక సమ్మె నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆశా వర్కర్లకు అర్హులైన వారికి జీఎన్ఎం, ఏఎన్ఎంలుగా పదోన్నతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్.వెంకటమ్మ, సత్తెమ్మ, సత్యావతి, రాణి, శివలీల, అన్నపూర్ణ, రమణ, పద్మ,రేణుక, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు వార్త

# ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయండి

కావలి ఆంజనేయులు

చండూరు,7సెప్టెంబర్,(ప్రభాతవార్త):



ఈ నెల 8 ఆదివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభ విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కావలి ఆంజనేయులు అన్నారు. ఆయన శనివారం ఆధ్వర్యంలో ఆత్మగౌరవ సభ కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా చండూరు మున్సిపాలిటీలో గల నేతాజీ నగర్‌లో ఆంజనేయులు మాట్లాడుతూ ముదిరాజ్‌లకు బిసి బంధు విడుదల చేయాలని, బిసిడి గ్రూప్‌నుండి బిసిఏలకు చేర్చాలని ,పండ్ల తోటల పెంపకానికి అవసరమై స్థలాన్ని ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నక్కబోతు వెంకయ్య,నక్కబోతు సురేష్, సంగెపు సురేష్, బొమ్మకంటి నరసింహ, గండూరి చెన్నయ్య, బొమ్మరగోని సైదులు, కారింగు భిక్షం,కారింగు గిరి, కస్తాల మాజి సర్పంచ్ బొమ్మలని ప్రేమలతసైదులు,తదితరులు పాల్గొన్నారు.

# సిఎం అల్పాహార పథకం తనిఖీ

అదనపు కలెక్టర్

చండూరు,7సెప్టెంబర్,(ప్రభాతవార్త):



సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం రెండవరోజులో భాగంగా అడిషనల్ కలెక్టర్ హేమంత్ కేశవ్ మండలంలోని బంగారిగడ్డ గ్రామంలోని ఉన్నతపాఠశాలలో శనివారం తనిఖీ చేశారు. విద్యార్థుకు సిఎం అల్పాహారాన్ని విద్యార్థులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, ఎంపిడివో యాకూబ్ నాయక్,ఎంఈవో గురువారావు, బంగారుగడ్డ గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేశంగౌడ్‌లు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి

చిట్యాలరూరల్, అక్టోబర్ 7, (ప్రభాతవార్త



ముదిరాజ్‌ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 8న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే ముదిరాజ్ ఆత్మగౌరవ బహిరంగ సభకు జిల్లాలోని ముదిరాజ్ లు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని చిట్యాల మండల ముదిరాజ్ సంఘం యువజన నాయకుడు ఈరమళ్ళ దయాకర్ ముదిరాజ్ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ముదిరాజ్ ల సంక్షేమానికి పనిచేస్తున్న అన్నీ సంఘాలు హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగేందుకు ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకత్వం కృషిచేస్తుందన్నారు. ప్రభుత్వం ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆత్మగౌరవ సభకు పిలిస్తే కాదు తెలిస్తే ఇంటికొకరు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# బీఆర్ఎస్‌లో జోష్



మంత్రి జగదీశ్వర్‌రెడ్డి సమక్షంలో 82 మంది చేరిక

పెన్‌పహాడ్, అక్టోబర్ 7, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, సూర్యాపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్, బీజేపీల నుండి బీఆర్ఎస్‌లోకి రోజు రోజుకు వలసలు పెరుగుతున్నాయి. సాధారణ ఎన్నికల సమీపిస్తున్న వేళ చేరికలు బీఆర్ఎస్‌లో జోష్‌ను నింపుతున్నాయి. రోజు రోజుకు పెరుగుతున్న చేరికలతో కేడర్‌లో నూతనోత్సాహం నెలకొన్నది శుక్రవారం రాత్రి మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీలను వీడి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో 82 మంది బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి గులాబీ కండువా కప్పి మంత్రి పార్టీలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిపారన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మితే నట్టేట ముంచుతారని, రాబోయే రోజుల్లో పార్టీలకతీతంగా ప్రజలు ఏకమై బీఆర్ఎస్ పార్టీకి అండగా నిలబడాలని కోరారు. అనాజీపురం సర్పంచ్ చెన్ను శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరికలు జరిగాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు లక్కపాక నర్సయ్య, ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ పార్టీ సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలకు మంచి సేవలు అందించాలి

## పోలీసులకు ప్రశంసాపత్రాలు అందజేత



ప్రభాతవార్త సూర్యాపేట : పోలీసులు విధి నిర్వహణలో మంచి సేవలు అందించి అందరి ప్రశంసలు పొందాలని జిల్లా కోర్టు జడ్జి రాజగోపాల్ అన్నారు. కోర్టులో శనివారం కోర్టు కమిటీ ఉన్నత స్థాయి సమీక్షాసమావేశంలో ఆయన మాట్లాడారు. కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు దర్యాప్తు విధానం కోర్టులో సమన్వయం శిక్షల అమలు, జైళ్ల నిర్వహణ, కోర్టు భవనాలకు సంబంధించిన సమస్యలు లోక్‌అదాలత్‌ల నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు. సెప్టెంబర్ మాసంలో జరిగిన జాతీయ మెగా లోక్‌అదాలత్ కార్యక్రమంలో జిల్లా పోలీసు సిబ్బంది సమన్వయంతో పని చేసి ప్రణాళికప్రకారం కేసులను విభజించుకొని 18 వేలకు పైగా కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. కేసులను పరిష్కరించడంలో ఎస్‌పి ఆధ్వర్యంలో పోలీసుసిబ్బంది మంచిగా పని చేసినట్లు ఎక్కువ కేసులను పరిష్కరించినట్లు అధికారులను అభినందించారు. అధికారులకు ప్రశంసాపత్రాలను అందచేసి అభినందించారు. కలెక్టర్ ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ కోర్టులో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని బడ్జెట్‌ను కేటాయించి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పి రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి సురేష్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అనిత, జిల్లా ట్రెజరి అధికారి రవికుమార్, జిల్లా ఫారెస్టు అధికారి సతీష్‌కుమార్, జైలు అధికారులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం ఉదయం పోషకాహారం అందించాలి : కలెక్టర్





హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 7 : ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి సమస్య లేకుండా ముఖ్యమంత్రి అల్పాహార పథకం ద్వారా మెనూ ప్రకారం ఉదయం పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అర్.వి కర్ణన్ ఆదేశించారు. శనివారం అనుముల మండల ప్రాథమిక పాఠశాలలో ముఖ్యమంత్రి అల్పాహార పథకం అమలు తీరును ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా అల్పాహారం సిద్ధం చేస్తున్న తీరును పరిశీలించి మెనూ అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం కూడా సక్రమంగా అందించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పరిశుభ్రత, ఆరోగ్యకరమైన వాతావరణం పాటిస్తూ పోషకాహారం అందించాలని, తాగునీరు అందించాలని, వంట ఏజెన్సీ సమస్య లేకుండా చూడాలని అర్‌డీవోను ఆదేశించారు. ఆయన వెంట అర్‌డీవో శ్రీరాములు, సాగర్ నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాజుకుమార్, తహసీల్దార్ జయశ్రీ, ఎంపీడీవో లక్ష్మి తదితరులు ఉన్నారు.

# కెటిఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్‌పి అపూర్వరావు



మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 7 ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ ఐటిశాఖమంత్రి కె.తారక రామారావు ఈనెల 10న మిర్యాలగూడ నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి కె.అపూర్వరావు పరిశీలించారు. ఈ పర్యటనలో కెటిఆర్ పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి అనంతరం స్థానిక ఎన్‌ఎస్‌పి క్యాంపు మైదానంలో నిర్వహించే ప్రగతి నివేదన సభలో పాల్గొనున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లను చేయాలంటూ అధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అధికారులతో కలిసి జిల్లా ఎస్‌పి అపూర్వరావు సభ స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి సోమ్‌నారాయణసింగ్, మిర్యాలగూడ డిఎస్‌పి వెంకటగిరి, సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ, ఎస్‌ఐలు బండి మోహన్, శ్రీనునాయక్, నర్సింహులు తదితరులున్నారు.

# ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లను సత్వరమే పూర్తి చేయాలి : కలెక్టర్







డిండి, అక్టోబర్ 7 ప్రభాతవార్త : ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ దేవరకొండ డివిజన్ లో డిండి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. మండలంలో ధరణి పోర్టల్‌లో భూసంబంధిత సమస్యలు, టి.అర్.33 లో రైతులు దరఖాస్తు చేసుకున్న పెండింగ్ దరఖాస్తులు తహశీల్దార్‌లతో సమీక్షించారు. చందం పేట మండలం లో పెండింగ్ ధరణి దరఖాస్తులపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి తో సమీక్షించారు. డిండి,నేరేడు గొమ్ము, మండలంలలో పెండింగ్ దరఖాస్తుల పై దృష్టి సారించిది పరిష్కరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారం లో క్షేత్ర స్థాయి లో కూడా విచారణ చేసి ధృవీకరణ చేసుకోవాలన్నారు. డిండి పి.హెచ్.సి.లో ఇన్ పేషంట్స్, ప్రసూతి గదులను పరిశీలించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద ఎంత మంది మహిళలకు స్క్రినింగ్ చేశారని అడిగారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం కింద గత వారం 280 మందికి స్క్రినింగ్ నిర్వహించినట్లు వివరించారు. పాఠశాలలు, హాస్టళ్లలో బోధ కాలు క్యాంప్ నిర్వహించి 1200 మందిని పరిశీలన చేసినట్లు తెలిపారు.

**డిండి ప్రాజెక్ట్ సందర్శించిన కలెక్టర్ :**

డిండి మండలంలో డిండి ప్రాజెక్టను జిల్లా కలెక్టర్ అర్.వి.కర్ణన్ శనివారం సందర్శించారు. డిండి ప్రాజెక్ట్ 1940లో ప్రారంభించి 1943 సవత్సరంలో పూర్తి చేశారని అధికారులు వివరించారు. డిండి ప్రాజెక్ట్ 2.5 టి.యం.సి. సామర్థ్యంతో, ప్రాజెక్ట్ కింద 12975 ఎకరాల ఆయకట్టు వుందని, ఎడమ మెయిన్ కెనాల్ ద్వారా 12640 ఎకరాలకు డిండి, గుండ్ల పల్లి మండలం కు సాగు నీరు అందిస్తున్నట్లు తెలిపారు. కుడి మెయిన్ కెనాల్ ద్వారా నాగర కర్నూల్ జిల్లా ఉప్పు నూతన మండలంలో 335 ఎకరాల ఆయకట్టు ఉందని అధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ అర్.డి. ఓ శ్రీ రాములు, ఇరిగేషన్ ఏ. ఈ. పయాజ్ లు ఉన్నారు.

# ఎట్టకేలకు సోలీపురం బ్రిడ్జికి మోక్షం

- అమల్లోకి వచ్చిన మంత్రి జగదీష్‌రెడ్డి హామీ
- రూ.404.50 లక్షలు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు



ప్రభాతవార్త సూర్యాపేట : నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలోని సోలీపురం బ్రిడ్జి నిర్మాణానికి ఎట్టకేలకు మోక్షం లభించింది. దశాబ్దాల నిరీక్షణకు తెరపడింది. బ్రిడ్జి లేక రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగింది. మునుగోడు ఉప ఎన్నికల్లో బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి హామీ ఇచ్చారు. కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించగానే మునుగోడు నుండి సోలిపేట గ్రామ మార్గమధ్యంలో బ్రిడ్జి నిర్మాణంచేయించేందుకు నిధులు మంజూరు చేయిస్తానని మంత్రి ఇచ్చిన హామీ అమల్లోకి వచ్చింది. బ్రిడ్జి నిర్మాణానికి రూ.404.50 లక్షల నిధులు మంజూరు చేస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కూడా పలుసార్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించారు. మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డిలు ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కలిసి వివరించగా సోలీపురం బ్రిడ్జి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. మునుగోడు నియోజకవర్గ కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న సోలిపేట బ్రిడ్జి ఎన్నికల అంశంగా పతాక శీర్షిక లకెక్కింది. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి నిర్మాణానికి మోక్షం కలిగింది. మంత్రి ఇచ్చిన హామీ నిలుపుకోవడం పట్ల ముఖ్యమంత్రి కెసిఆర్ నిధులు విడుదల చేయడంతో గ్రామస్తులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. దసరా ముందు మునుగోడు ప్రజలకు తీపి కబురు అందించారు. నిధుల విడుదల పట్ల బిఆర్ఎస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.